PRGI No. APTEL/26/A0119,

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 20 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 19 | పేజీలు : 12 | వెల : 4/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ, ఆజ్యం పోయకూడదు

- పోలండ్ ఉపప్రధానికి జైశంకర్ చురక
- గత ఏడాది పాకిస్థాన్ వెళ్లి కశ్మీర్‌పై ఉమ్మడి ప్రకటన చేసిన పోలండ్ ఉప ప్రధాని
- ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని జైశంకర్ విమర్శ
- ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని పిలుపు



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- మరణించిన ఆరుగురు మావోయిస్టుల గుర్తింపు
- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్
- ఈ నెల 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు కాల్పులు
- మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు

### ఏ దేశానికి వెళ్లినా భారతీయుల విజయాలు

# గర్వకారణం




- భారత దేశం యువశక్తితో సిద్దంగా ఉంది
- నేడు ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరులకొరతతో ఉన్నాయి.
- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- జ్యూరిచ్ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**అమరావతి**

ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణంగా ఉంటున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సోమవారం స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో మంత్రులు లోకేష్, టీజీ భరత్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్విట్జర్లాండ్ దేశంలోని ప్రముఖ కంపెనీల వివరాలు... పెట్టుబడుల సాధనకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు - మిగతా3లో



### పశుగణ రంగమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు

# బలమైన ఆధారం

- లింగ నిర్ధారిత వీర్యనాళికలతో పెయ్య దూడల ఉత్పత్తి పెంపు
- జన్మభూమి తరహాలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు
- ఈ నెల 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శిబిరాల ఏర్పాటు
- నిడమానూరులో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుగణ రంగ అభివద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ మరియు పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా - మిగతా3లో



# అధికారాన్ని బీజేపీ కేంద్రీకరిస్తున్నది

- దేశంలో అధికారాన్ని కేంద్రీకృతం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నం.. తమ పార్టీ వికేంద్రీకరణను విశ్వసిస్తుంది
- మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ 73, 74వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చింది
- రాజ్యాంగాన్ని పరిరక్షించడం అంటే గ్రామీణ స్థాయిలో పరిపాలనను వికేంద్రీకరించడం అవుతుంది
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

### పేదల దాహార్తి కష్టాలకు

# పరిష్కారం

- రూ.200కే మంచినీటి కుళాయి కనెక్షన్
- సుపరిపాలనలో భాగంగా 200 రూపాయలకే మంచినీటి కుళాయి కనెక్షన్లు
- లబ్ధిదారుడు కట్టాల్సిన రూ.200 సైతం చెల్లిస్తున్న శివశక్తి ఫౌండేషన్
- పల్నాడు జిల్లా వినుకొండలో ప్రారంభం



**అమరావతి**

పల్లె, పట్టణాల్లోని ఇళ్లకు మున్సిపల్ కుళాయిని ఏర్పాటు చేయాలంటే ప్రాంతాన్ని బట్టి ఒక్కో రేటు ఉంటుంది. సాధారణంగా రూ.5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఉంటుంది. అంతేగాక రకరకాల కండిషన్స్‌తో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అయితే ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుగు ఏకంగా రూ.10,500 వసూలు చేశారు. చివరికి కుళాయి వచ్చినా సమయానికి నీరురాని దుస్థితి. కానీ పల్నాడు జిల్లాలో మాత్రం పేదలకు రూ. 200లకే మున్సిపల్ కుళాయి కనెక్షన్లు ఇస్తున్నారు. ఆ డబ్బును సైతం లబ్ధిదారుడు చెల్లించాల్సిన - మిగతా3లో

### బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్
- జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక
- గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



### విధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది




**పాలకొల్లు:**

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను జగన్ దారి మళ్లిస్తే.. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షేమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రూ.కోటి 80 లక్షలతో క్రైస్తవ శ్మశాన వాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “అధికారం దక్కలేదనే పగతో వైకాపా నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. విధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది” అని నిమ్మల పేర్కొన్నారు.

### టీం 11 ముఖం చూసి ఎవరైనా

# పెట్టుబడులు పెడతారా?

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పోరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు
- అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు



**అమరావతి**

“ఏపీలో ఉన్న టీం 11‘ ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ ‘ఏడుపుగొట్టు టీం‘ కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా - మిగతా3లో

# పశుగణ రంగమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం

-మొదటిపేజీ తరువాయి


జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ శిబిరాల కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశుపాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని పేర్కొంటూ, పశుపోషకులకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు, పుంగనూరు ఆవులు, గోదావరి గేదెలు, నెల్లూరు, మాచెర్ల గొర్రెలు, అశీల్ కోళ్లకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు, గేదెలు, 231.49 లక్షల గొర్రెలు, మేకలు




(దేశంలో రెండవ స్థానం), 1078.63 లక్షల కోళ్లు ఉండగా, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు. పశుగణ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1,67,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, ఇది 202425 ఆర్థిక సంవత్సరంలో జీవీఏలో 10.26 శాతంగా ఉన్నట్లు మంత్రి వివరించారు. పశుగణ ఉత్పత్తుల్లో రాష్ట్రం 2739 కోట్ల గుడ్ల ఉత్పత్తితో దేశంలో మొదటి స్థానం, 11.30 లక్షల మెట్రిక్ టన్నుల మాంస ఉత్పత్తితో నాలుగవ స్థానం, 139.40 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తితో ఏడవ స్థానంలో నిలిచిందని తెలిపారు.

# జనసేన గూటికి సుచరిత

**గుంటూరు :** ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి.కూటమి అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఆ పార్టీలో ఉన్న చాలామంది నేతలు కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇటీవల ఆ చేరికలు తగ్గుముఖం పట్టాయి. అయితే సంక్రాంతి తర్వాత చాలామంది వైసిపి నేతలు పార్టీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని మహిళా నేతలకు ప్రాధాన్యత తగ్గినట్లు వార్తలు వస్తున్నాయి. అందుకే వారు పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ముఖ్యంగా గుంటూరు జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి పార్టీకి రాజీనామా చేస్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఆవిర్భావం నుంచి జగన్ వెంట అడుగులు వేస్తున్న చాలామంది నేతలు ఉన్నారు. అటువంటి వారిలో గుంటూరు జిల్లాకు చెందిన మేకతోటి సుచరిత ఒకరు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆమెకు ఎంతగానో ప్రోత్సాహం అందించారు. జడ్పిటిసి సభ్యురాలిగా అవకాశం ఇచ్చారు. 2009లో ఆమె తొలిసారిగా గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతోనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. అందుకే ఆయన అకాల మరణంతో కుమారుడు జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. అయితే ఉప ఎన్నికల్లో మరోసారి



విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మూడోసారి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచేసరికి జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో నాలుగో సారి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు మేకతోటి సుచరిత

కొంతకాలంగా పొలిటికల్ గా సైలెంట్ గా ఉన్నారు సుచరిత మొన్నటి ఎన్నికల్లో ప్రత్తిపాడు బదులు తాడికొండ నుంచి పోటీ చేశారు. అది ఎంత మాత్రం ఆమెకు అంగీకారం కాదు. ఎందుకంటే 2009 నుంచి ఆమె ప్రత్తిపాడు నుంచి పోటీ చేస్తూ వచ్చారు. 2019లో అదే నియోజకవర్గంలో నుంచి గెలిచేసరికి జగన్ మంత్రివర్గంలో హోం మంత్రి పదవి అందుకున్నారు. కానీ విస్తరణలో భాగంగా రెండునర ఏళ్ళకే మంత్రి పదవి పోగొట్టుకున్నారు. అయితే తనను మంత్రివర్గం నుంచి తొలగించడం పై అసంతృప్తికి గురయ్యారు. పార్టీకి దూరమవుతారని కూడా ప్రచారం నడిచింది. అయినా సరే పార్టీలో కొనసాగుతూ వచ్చారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెను ప్రత్తిపాడు నుంచి తాడికొండ కు మార్చారు. అప్పట్లో కూడా ఆమె అసంతృప్తికి గురైనట్లు వార్తలు వచ్చాయి. అయితే గత 19 నెలల కాలంలో ఆమె యాక్టివ్ గా మారింది తక్కువ. అయితే వైసీపీలో ఉంటే తనకు రాజకీయ భవిష్యత్తు లేదని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే జనసేనలో చేరేందుకు ఆమె సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. సంక్రాంతి తర్వాత ఆమె జనసేన లో చేరడం ఖాయమని టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# కోట్ల ఫ్యామిలీ దూరమేనా

**కర్నూలు :** టీడీపీ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఆయన గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే ప్రయత్నం కూడా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చేయడం లేదట. దీంతో డోన్ నియోజకవర్గంలో మాత్రమే కాదు కర్నూలు జిల్లాలో కోట్ల మౌనంపై అనేక ఊహాగానాలు ఊపందుకుం టున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు వరకూ యాక్టివ్ గా తిరిగిన ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత మాత్రం పూర్తిగా నిరాశలో మునిగిపోయారు. కర్నూలు జిల్లాలో కోట్ల కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అదే సమయంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా ఒక వెలుగు వెలిగారు. ..2024 ఎన్నికలకు ముందు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తన కుటుంబంతో కలసి టీడీపీలో చేరారు. తన తండ్రి సుదీర్ఘకాలం కొనసాగిన కాంగ్రెస్ పార్టీని వదిలేసి ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర విభజనకు కారణమైన కాంగ్రెస్ కు రాష్ట్రంలో పుట్టగతులు లేవని భావించిన ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారని అంటారు. వైసీపీలోకి వెళ్లడం ఇష్టంలేక టీడీపీలోకివచ్చారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాకతో కర్నూలు జిల్లాలో టీడీపీకి అదనపు బలం చేకూరినట్లయింది. అయితే దే సమయంలో తనకు శత్రువుగా భావించే కేఈ కృష్ణమూర్తి కూడా రాజకీయంగా రిటైర్ అయ్యారు. కానీ కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యే సీటును అయిష్టంగానే తీసుకున్నారు. గెలిచిన తర్వాత మంత్రి పదవి వస్తుందని ఆశిస్తే, తన రాజకీయ అనుభవమంత



వయస్సు లేని టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి మంత్రి కావడం ఆయనను కుదురునివ్వకుండా చేస్తుందంటున్నారు.వచ్చే ఎన్నికల నాటికి తాను కూడా రాజకీయంగా వైదొలగాలని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి నిర్ణయించుకున్నట్లు సమాచారం. అవసరమైతే తన సతీమణిని రాజకీయాల్లో కొనసాగించాలని, తాను మాత్రం రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సన్నిహితుల వద్ద పదే పదే ప్రస్తావిస్తున్నారట. తాను ఇక ఏ ఎన్నికల్లో పోటీ చేయబోనని కుటుంబంలోని ముఖ్యులతో పాటు సన్నిహితులకు కూడా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చెబుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం డోన్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నా అక్కడికే పరిమితమయిన కోట్ల ఇక రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదంటున్నారు. రాజకీయాలు ఇక తనకు పనికి రావని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సన్నిహితుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మరి కోట్ల నిర్ణయం ఎలా ఉంటుందన్నది చూడాలి.

## ఏ దేశానికి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

పెట్టేలా స్విట్జర్లాండ్ కంపెనీలతో సంప్రదింపులు జరిపేందుకు సహకరించాలని భారత రాయబారి మృదుల్ కుమార్ ను కోరిన ముఖ్యమంత్రి. ఫార్మా, వైద్య పరికరాలు, మిషనరీ తయారీ, హార్డ్‌వేర్‌ఎలక్ట్రానిక్స్, రైల్ కంపోనెంట్స్, టెక్నిలకల్ టెక్స్ టైల్స్, ఆర్ అండ్ డీ కేంద్రాలు వంటి రంగాల్లో సహకారం కోరిన సీఎం. ఈ మేరకు ఏపీ తెచ్చిన పాలసీలను... పారిశ్రామిక ప్రగతి కోసం తీసుకున్న నిర్ణయాలను భారత్ అంబాసిడర్ కు వివరించిన సీఎం చంద్రబాబు. సీఎం చంద్రబాబు 2025లో చేపట్టిన దావోస్ పర్యటన సక్సెస్ అయిందని... సుమారు రూ. 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాకారమయ్యాయన్న మదుల్ కుమార్. నేడు ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరులకొరతతో ఉన్నాయి. భారత దేశం యువశక్తితో సిద్దంగా ఉంది. ప్రపంచ మానవ వనరుల కొరతకు సమాధానం భారతదేశంలోనే లభిస్తుంది. లిచ్టెన్ స్టైన్ వంటి దేశంలో ఏఐ పురోగతి ఆసక్తిదాయకంగా ఉంది. ఫిబ్రవరిలో భారతదేశంలో జరిగే ఏఐ సదస్సులో లిచ్టెన్ స్టైన్ దేశ ప్రతినిధులతో సమావేశమవుతాను. ప్రకృతి సేద్యంలో మేం దేశంలో టాప్ లో ఉన్నాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్విట్జర్లాండ్ లోని ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశంలోని భారత రాయబారి మదుల్ కుమార్ ను కోరారు. పెట్టుబడుల సాధన కోసం ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబును స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మదుల్ కుమార్ సమావేశమయ్యారు. వీరి భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు. స్విట్జర్లాండ్ లోని వివిధ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఇరువురూ చర్చించారు. ఫార్మా, వైద్య పరికరాలు, యంత్ర పరికరాలు, భారీ మెషినరీ తయారీ, హార్డ్‌వేర్‌ఎలక్ట్రానిక్స్, రైల్ కాంపొనెంట్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, పరిశోధనా కేంద్రాల వంటి అంశాల్లో స్విట్జర్లాండ్ ముందంజలో ఉందని భారత రాయబారి సీఎం బృందానికి వివరించారు.

## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

-మొదటిపేజీ తరువాయి



లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు. “ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. మళ్లీ క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి“ అంటూ లోకేశ్ సెటైర్ల వర్షం కురిపించారు. గత 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుందని, దీని ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని లోకేశ్ తెలిపారు. దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే రావడం గర్వకారణమని, పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ఇప్పుడు నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడి, ఢిల్లీని సైతం దద్దరిల్లేలా చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించడం వల్లే తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అభివృద్ధిని జోడించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని లోకేశ్ అన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు నేడు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి కారణం ‘బ్రాండ్ సీబీఎన్‘ అని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుకు ఉన్న విజన్ కారణంగా ఆయన్ను ఏ విషయంలో అయినా గుడ్డిగా అనుసరించవచ్చని లోకేశ్ అన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా కొందరు విమర్శిస్తారని, కానీ భవిష్యత్తులో అవే అభివృద్ధి ఫలాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు జీపీఎస్ లాంటివారని, ఆయన నాయకత్వంలో తామంతా ఒక యంగ్ టీంగా ఎటువంటి ఈగోలు లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ఆయన విజన్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ‘బ్రాండ్ సీబీఎన్‘, ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‘, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ‘డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‘ వల్లే కంపెనీలు ఏపీకి క్యూ కడుతున్నాయని వివరించారు. గుజరాత్, ఒడిశా మాదిరిగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగుతున్నాయని, డీఎస్సీ పూర్తి చేయడం, కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించడం వంటి హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ అజెండా అని స్పష్టం చేశారు. చిత్తూరు-కడపను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా, ఉత్తరాంధ్రను ఫార్మా, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని లేదా తాము పనిచేస్తున్న కంపెనీలను ఏపీకి తీసుకురావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి టీజీ భరత్, ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు డా. వేమూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల దాహార్తి కష్టాలకు పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

పనిలేకుండా ఓ ఫౌండేషన్ ఆ రూ. 200లను కూడా చెల్లిస్తోంది. రాష్ట్రంలోని పేదల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. ప్రజలకు సురక్షితమైన నీటిని సరఫరా చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టింది. పల్లె ప్రజల గొంతుక తడారిపోకుండా, దాహార్తి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతుంది. సుపరిపాలనలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండలో 200 రూపాయలకే మంచినీటి కుళాయి కనెక్షన్ల పథకం ద్వారా కుళాయిలను ఏర్పాటు చేశారు. వినుకొండ మున్సిపాలిటీ 30వ వార్డ్ సంజయ్ గాంధీ నగర్‌లో పేదలకు రూ.200 తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నేడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని 32 వార్డుల్లో 220 కనెక్షన్లు (ధూూ) పేదల ఇండ్లకు రూ.200 ఇవ్వటం జరిగిందని, లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.200 కుళాయి కనెక్షన్ ఫీజును సైతం శివశక్తి ఫౌండేషన్ చెల్లించడం అభినందనీయమని జీవీ ఆంజనేయులు తెలిపారు. గత వైఎస్సార్సీపీ పాలనలో పేదల ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే రూ.10,500 వసూలు చేసే వారని జీవీ ఆంజనేయులు వెల్లడించారు. పట్టణంలో పేదలు కుళాయి కనెక్షన్ ఫీజు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాము వినుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు రూ.200 కుళాయి కనెక్షన్లు ఇచ్చి వారి దాహార్తిని తీరుస్తున్నామన్నారు. గత పాలకుల వైఫల్యాం : అయితే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటిని అందిస్తామని గత వైఎస్సార్సీపీ పాలకులు ప్రచారం చేసుకున్నారు. కానీ ఆచరణలో మాత్రం ఆ పథకాన్ని అమలు చేసింది లేదు. అక్కడక్కడ నామమాత్రంగా పనులు చేసి అవి పూర్తయినట్లు ఆర్భాటంగా చేశారు. ఆ పథకం ద్వారా ఒక్క చుక్క నీటిని అందించిన దాఖలాలు లేవు. పల్లెల్లో తాగునీటి సదుపాయాన్ని మెరుగుపరిచే పేరుతో జలజీవన్ మిషన్ మొదటి దశలో భాగంగా 50 గ్రామ పంచాయితీల్లో రూ. 8.6 కోట్లతో పనులు చేపట్టారు. అందులో భాగంగా కొత్త పైపులైన్లు, ట్యాంకుల నిర్మాణం, ఇంటింటా కుళాయిల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. అయితే ఆ పనులు మాత్రం పూర్తి కాలేదు. అక్కడక్కడ కొంత మేర పనులు చేపట్టినా, అవి నామమాత్రంగా మిగిలిపోయాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారులు ఆ పనులను మధ్యలోనే వదిలేశారు.

# దళితులపై ఇంత కక్ష ఎందుకు

కూటమి ప్రభుత్వంపై .మండిపడ్డ బడుగు శ్రీనివాస్ రావు

పిన్నెల్లి గ్రామంలో కార్యకర్త సాల్మన్ హత్యను తీవ్రంగా ఖండించిన.బడుగు శ్రీనివాస్ రావు



**కాట్రేనికోన ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో టీడీపీ గూండాల చేతిలో హత్యకు గురైన వైఎస్సార్సీపీ ఒక దళిత కార్యకర్త మందా సాల్మన్ హత్యను తీవ్రంగా ఖండించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ముమ్మిడివరం నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బడుగు శ్రీనివాసరావు ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి దగ్గర నుండి దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని చంద్ర బాబుకు దళితులంటే ఎందుకంత కోపము తెలియడం లేదని దళితులపై ఇన్ని దాడు లు జరుగుతున్న డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం బాధాకరం`మన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వనికి ప్రజలు దళితులు గుణ పాఠం చెబుతారని బడుగు శ్రీనివాసరావు అన్నారు

# విషాదం నుంచి విజయం వైపు

కలెక్టర్ సహాయంతో చదువుకుంటున్న లక్ష్మీ ప్రసన్న




**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 19 :** చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి లక్ష్మీ ప్రసన్న కుటుంబం 2024లో మట్టి మిద్దె కూలి ఘోర విషాదాన్ని ఎదుర్కొంది. ఈ ఘటనలో ఆ అమ్మాయి తన కుటుంబాన్ని కోల్పోయింది.ఆ సమయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ "నీ చదువు ఖర్చులు నేను చూసుకుంటాను" అని మాట ఇచ్చారు.ఆ మాట నిలబెట్టుకుంటూ సోమవారం నాడు లక్ష్మీ ప్రసన్న ఇంటర్ మొదటి సంవత్సరం ఫీజుకు సంబంధించిన చెక్‌ను అందజేశారు.ప్రస్తుతం ఆ అమ్మాయి నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది.ఈ సహాయానికి జిల్లా కలెక్టర్ కు మరియు జాయింట్ కలెక్టర్ వేమిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డికి చిన్నవంగలి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 19 :** 37వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా చాగలమర్రి మండలం మద్దూరు హై స్కూల్‌లో హెచ్ఎం మహబూబ్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవీంద్ర రెడ్డి, రూట్ ఆఫీసర్ కుత్బుద్దీన్ బాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రూట్ ఆఫీసర్ కుత్బుద్దీన్ బాషా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపరాదని, హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, మితిమీరిన వేగం ప్రమాదకరమని తెలిపారు.ప్రమాద సమయంలో ప్రథమ చికిత్స, సి పి ఆర్ ఎలా చేయాలి, క్షతగాత్రులను ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు వివరించారు.అలాగే రహదారి భద్రత కోసం ప్రతిజ్ఞ చేయించి, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, గ్రామ పెద్దలు, టోల్ యాజమాన్యం, అంబులెన్స్, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వానికి మారు పేరు డా.జమాల్ ఖాన్

అగ్నిప్రమాద నిరుపేద గిరిజన కుటుంబానికి

గృహ నిర్మాణ సామాగ్రి అందజేత




**ఎటపాక,జనవరి 19, ప్రజాజ్యోతి:** అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు,జెకెసి ట్రస్టు చైర్మన్,చింతూరుటిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ అండగా నిలిచారు.ఎటపాక మండలం రాఘవా పురం గ్రామంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన కొర్రి బాబు, అనూష దంపతులను సోమ వారం ఆయన పరామర్శిం చారు.శనివారం బాధితులు పొలం పనులకు వెళ్లిన సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.స్థానికులు ఆర్పివేసే లోపే ఇంట్లోని సామాగ్రి, నగదు, ధాన్యం కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనతో ఆ కుటుంబం వీధిన పడిం ది.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన డా.జమాల్ ఖాన్ బాధితుల వద్దకు వెళ్లి ధై ర్యం చెప్పారు. కేవలం ఓదార్పుతో సరిపెట్టకుండా, వారు తిరిగి ఇల్లు నిర్మించుకోవడానికి అ వసరమైన ఇనుప పైపులు, సిమెంట్ రేకులను అందజేశారు.వీటితో పాటు 30 కిలోల బి య్యం, రగ్గులను పంపిణీ చేసి తక్షణ ఆకలి తీర్చారు.కష్టకాలంలో తమను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన జమాల్ ఖాన్ కు బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలు పుకుంది.ఈ కార్యక్రమంలో కణితి మధు,గ్రామ పెద్దలు కొమరం నాగేశ్వరరావు,సోంది దుర్గా రావు,ఉయక నాగేశ్వరరావు,తెల్లం అనంత బాబు,పోడియం శ్రీను,మాజీ ఎంపీటీసీ పంద్రం కాంతమ్మ, మడకం సత్యం,శీలం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని జమాల్ ఖాన్ సేవలను కొనియాడారు.

# గెడ్డం వారి ఆత్మీయ కలయిక

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా ముమ్మిడివరం. క్రాప చింతలపూడి, శాంతినగర్ గ్రామంలో ఈరోజు ఘనంగా గెడ్డం దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో గెడ్డం వారి కుటుంబాల సంబంధిత ఆత్మీయక కలయిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ రిటైర్ డి. ఈ. గెడ్డం ఏసుదాసు దంపతులు, మున్సిపల్ కమిషనర్ రవివర్మ, కాకినాడ స్మార్ట్ సిటీ సి డి ఓ. చక్రవర్తి, పాల్గొన్నారు. ఏసుదాసు మాట్లాడుతూ గెడ్డం వారి కుటుంబాల సంబంధిత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేయడం ఈరోజు చాలా సంతోషంగా ఉందని, అందరూ కలిసి ఉండాలి అందులో మనం ఉండాలి అనే నినాదంతో ఈరోజు మన కుటుంబాలన్నీ కలిసి గెట్ టుగెదర్ పార్టీ ఏర్పాటు చేసుకోవడం గడ్డం వారి కుటుంబాలకు, గంటి వారి కుటుంబాలకు గొల్లపల్లి వారి కుటుంబాలకు, గుత్తల వారి కుటుంబాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర కమిషనర్ రవి వర్మ మాట్లాడుతూ గెడ్డం వారి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అతిథిగా నన్ను పిలవడం ఈ కార్యక్రమంలో నేను పాలు పంచుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని కుటుంబాల ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించగలమని ప్రతి ఒక్కరూ కుటుంబాలలో ఐక్యతగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానుయేలు, ముమ్మిడివరం నగర పంచాయతీ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, హైదరాబాద్ ఈసీఎల్ లో మేనేజర్ గా పనిచేస్తున్న జాయ్, గెడ్డం బుజ్జి,గంటి రాజు, గెడ్డం అమరావతి,గెడ్డం టోనీ, గంటి ప్రవీణ్, గెడ్డం జగదీష్, గంటి జ్యోతి రామకృష్ణ, గుత్తల సత్యనారాయణ, గుత్తాల సందీప్, గెడ్డం సత్యనారాయణ, గెడ్డం అమరావతి, గెడ్డం వర లక్ష్మి, గెడ్డం శాంతమ్మ, గడ్డం విజయ రత్నం కుమారి, గొల్లపల్లి విశాలాక్షి,గంటి నాగమల్లి, కురుపూడి రేఖ,గెడ్డం శిరీష, గుత్తాల చాందిని, దుక్కుపాటి కరుణాకర్ రెడ్డి, దుక్కుపాటి వంశీ,గెడ్డం రేఖ,గొల్లపల్లి ప్రియాంక, మొదలగు వారు పాల్గొన్నారు.



# డోన్‌లో వినూత్నంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించిన వారికి యమధర్మరాజు వేషధారులచే సన్మానం

**డోన్ ప్రజాజ్యోతి :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలో సోమవారం వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్‌లు, సీట్‌బెల్ట్‌లు ధరించి తమ ప్రాణాలను కాపాడు కోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు.ఈ అవగాహన కార్యక్రమంలో యముడు, చిత్రగుప్తుడు, యమదూతల వేషధారణలో పాల్గొన్న వ్యక్తులు రహదారిపై ప్రయాణిస్తూ హెల్మెట్‌లు, సీట్‌బెల్ట్‌లు ధరించిన వాహనదారులను ఆపి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ వినూత్న విధానం ప్రజల దృష్టిని ఆకర్షించి రహదారి భద్రతపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది.ఈ సందర్భంగా మోటార్ వాహనముల తనిఖీ అధికారి టి. క్రాంతి కుమార్ మాట్లాడుతూ, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్‌లు ధరించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా, ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి, రూరల్ ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎక్సైజ్ నిఘాతో భద్రమైన సంక్రాంతి పాలకొల్లులో ప్రోహిబిషన్ సీఐ మద్దాల శ్రీనివాస్ సమర్థ పనితీరు.

అక్రమ మద్యం, నాటు సారాపై ఉక్కుపాదం.

మాదకద్రవ్యాల నివారణకు పలుమార్లు యువతలో విస్తృత అవగాహన.

గ్రామాల వారీ ఎక్సైజ్ పర్యవేక్షణకు ప్రజల ప్రశంసలు.

**పాలకొల్లు జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఎక్సైజ్, ప్రోహిబిషన్ విభాగం సీఐ మద్దాల శ్రీనివాస్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రదర్శించిన నిబద్ధతాయుత సేవలు ప్రజల మన్ననలు పొందాయి. తెలుగువారి పెద్ద పండుగకు ముందు నుంచే అక్రమ మద్యం విక్రయాలు, నాటు సారా తయారీ, గాంజా రవాణా వంటి కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఆయన రూపొందించిన కార్యాచరణ విజయవంతమైంది.ఎక్సైజ్ సీఐగా మద్దాల శ్రీనివాస్ ప్రత్యేక బృందాలతో గ్రామాల వారీగా నిఘా పెంచారు.పండుగ రోజుల్లోనూ నిరంతర గస్తీ, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో అక్రమ వ్యాపారులకు అవకాశం లేకుండా పోయింది. ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంక్రాంతిని జరుపుకోవడంలో ఎక్సైజ్ శాఖ సీఐ మద్దాల శ్రీనివాసు పనితీరుతో కీలక పాత్ర పోషించింది.మరోవైపు యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చేయాలనే ఉద్దేశంతో సీఐ ఆధ్వర్యంలో పలుమార్లు పాలకొల్లు పరిధిలోని కళాశాలల్లో,విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గాంజా,డ్రగ్స్, నాటు సారా వల్ల కలిగే శారీరక మానసిక దుష్పరిణామాలను స్పష్టంగా వివరించడంతో విద్యార్థుల్లో చైతన్యం పెరిగింది. వ్యసనరహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని ఆయన అనేక సార్లు ఆయన స్పష్టం చేశారు.ఎక్సైజ్, ప్రోహిబిషన్ విభాగంపై ప్రజల్లో నమ్మకం పెరగడానికి సీఐ మద్దాల శ్రీనివాస్ పనితీరే ప్రధాన కారణమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.అక్రమాలకు తావులేకుండా, చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూనే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.సంక్రాంతి అనంతరం కూడా ఇదే స్ఫూర్తితో పాలకొల్లు పరిధిని వ్యసనరహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేస్తోంది. విధి నిర్వహణలో అంకితభావం చూపుతున్న సీఐ మద్దాల శ్రీనివాస్ సేవలు ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.




# మృతుని కుటుంబానికి పిసిని చంద్రమోహన్ పరామర్శ

– కుటుంబాన్ని ఓదార్చి ,ఆర్థిక సహాయం అందజేసిన పిసిని



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన పిసిని రామారావు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై కొన్ని రోజులపాటు మృత్యువు తో పోరాడుతూ 16 వ తేదీ శుక్రవారం నాడు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు ,రాష్ట్ర కార్యదర్శి ,ఆర్ ఇండియా తూర్పు కాపు అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అతని కుటుంబాన్ని సోమవారం నాడు పరామర్శించారు. మృతికి గల కారణాన్ని తెలుసుకుని ,కుటుంబ సభ్యులను ఓదార్చి , తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి రూ. 10000 ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో
జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు గార బాబూరావు ,
జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నశీనాయుడు ,
గ్రామ సర్పంచ్ అంబల్ల శ్రీనివాసరావు ,
అంబల్ల లక్ష్మశీనాయుడు ,
కెల్ల దాలినాయుడు మాజీ సర్పంచ్ ,జనసైనికులు ఉన్నారు

# పెట్రోలు పోసి నిప్పు అంటించిన నిందితుడు అరెస్టు...




**గుత్తి జనవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని బేతపల్లి గ్రామం నందు రెండు రోజుల క్రితం మధ్యాహ్నం సమయంలో చాకలి రామాంజినేయులు తొండాబుక్కి ని పట్టుకుని తన సమీప బందువైన చాకలి శ్రీనివాసులు ఇంటి వద్ద కు పోయి అతని మీదకు నవ్వులాటకు వేసినందున శ్రీనివాసులు కోపంతో రామాంజినేయులు తో గొడవపెట్టుకొని నీఅంతుచూస్తాను, చంపుతా అని చెప్పడం జరిగిందని, అన్నట్లు గానే రామాంజినేయులు ను చంపాలనే ఉద్దేశ్యముతో శ్రీనివాసులు పెట్రోల్ తీసుకొని వచ్చి, అదేరోజు రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో రామాంజినేయులు ఇంటి వద్దకు వెళ్లి రామాంజినేయులు ఇంట్లో వున్నాడనుకొని అతని భార్య, పిల్లలపైన, ఇంటిలోపల పెట్రోలు చల్లి నిప్పు పెట్టడం జరిగినది. రామాంజినేయులు భార్య, కొడుకు తప్పించుకోగా, రామాంజినేయులు కూతురు నాగసముద్రం లక్ష్మి, పది సం,లు అను అమ్మాయి మంటలలో చిక్కుకొని గాయపడినదని, ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వాసుపత్రి నందు చికిత్స పొందుతున్నది అని కేసు నమోదు చేసి గుత్తి సీఐ ఎం రామారావు, ఎస్ఐలు కె.సురేష్, డి.అమీర్ ఖాన్ మరియు సిబ్బంది కలిసి ఈరోజు ఉదయం పదకొండు గంటల సమయంలో గుత్తి రైల్వేస్టేషన్ దగ్గర, అంబేద్కర్ చిల్డ్రన్స్ పార్కు వద్ద గల ఆంజినేయస్వామి గుడి వద్ద నిందితుడిని అరెస్టు అరెస్టు చేయడం జరిగినదని,అరెస్టు లో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగిందని సీఐ ఎం రామారావు తెలపడం జరిగినది .

# "ఇంటింటికి ఉపాధి" పేరుతో జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని సిపిఎం

**గుత్తి జనవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుత్తి ఆర్ ఎం బి బంగ్లా నుండి బైక్ ర్యాలీ గా గుత్తి మండలంలోని ఊటకల్లు, బేతపల్లి యంగనపల్లి , ధర్మాపురం,బాచుపల్లి,కరిటికొండ గ్రామాల్లో " ఇంటింటికి ఉపాధి" గా కరపత్రాలను పంపిణీ చేస్తూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించాలని" , జిరాంజీ పేరుతో వస్తున్న కొత్త పథకాన్ని రద్దు చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉటకల్లు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలిపారు ఈ చట్టం రావడం వలన పేద ప్రజలకి నష్టం కలిగించే విధంగా ఉంది కొత్త చట్టం వస్తే కూలీలు పని ని డిమాండ్ చేసే హక్కు కోల్పోతారని కేంద్ర ప్రభుత్వం మే ఏ పని కల్పించాలని డిసైడ్ చేస్తుంది ఉపాధి కూలీలు అడిగిన పని పెట్టడానికి వీలు ఉండదని కనుక వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం మండల కార్యదర్శి వి నిర్మల మండల కమిటీ సభ్యులు మల్లేష్ మల్లికార్జున మద్దిలేటి సిపిఎం పార్టీ కార్యకర్తలు అశోక్ చందు గంగాధర్ ఓబన్నారమ్మ ఊర్మిళ శేఖర్ శివ నారాయణస్వామి మారి తదితరులు పాల్గొన్నారు



# ఐద్వా ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి!

### పొడియం రత్తమ్మ పిలుపు

### మాధవరావుపేటలో ఘనంగా సంఘం జెండా ఆవిష్కరణ

**ఎటపాక,జనవరి 19 ప్రజాజ్యోతి:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఎటపాక మండలం మాదవరావుపేట గ్రామంలో సోమవారం ఐద్వా జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐద్వా మండల కార్యదర్శి పొడియం రత్తమ్మ జెండాను ఎగురవేసి సభ ఉద్దేశాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈనెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయని తెలిపారు.ఈ మహాసభల కంటే ముందుగా, ఈనెల 25వ తేదీన నిర్వహించబోయే భారీ బహిరంగ సభను దిగ్విజయం చేయాలని ఆమె కోరారు."మహిళా హక్కుల రక్షణ కోసం,సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు ఊరుకో బండి, ఇంటికో మనిషి చొప్పున కదలివచ్చి మన శక్తిని చాటాలి" అని రత్తమ్మ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సంఘం నాయకులు సునీత, రత్తమ్మ, సమ్మక్క, మౌనిక, సుబ్బమ్మ, బంగారమ్మ, లక్ష్మి, రత్నమ్మ, నాగమణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈ పంట నమోదు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి సుమతి

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 19 :** రుద్రవరం రెవెన్యూ పరిధిలో ఈపంట నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ రుద్రవరం మండలంలో రబి పంటకాలానికి సంబంధించి ఇప్పటివరకు 26,500 ఎకరాలలో వివిధ పంటలు సాగు చేయడం జరిగిందని ఇప్పటివరకు 3500 ఎకరాలు మాత్రమే పంట నమోదు చేశారని కావున రైతులు త్వరపడి ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రుద్రవరం మండలంలోని 14 రైతు సేవ కేంద్రాలలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు అంతేకాకుండా ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు రైతు సేవ కేంద్రాల సిబ్బందిని కలిసి ఏ పి ఏ ఐ ఎం ఎస్ అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సెల్ ఫోన్ ద్వారానే ఈ పంట నమోదు మార్కెట్ వివరాలు వాతావరణ సూచనలు తదితర వివరాలు రైతులే స్వయంగా చూసుకోవచ్చు అని తెలిపారు. అదేవిధంగా రుద్రవరం మండలంలో 11074 మంది రైతులు పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారు ఇందులో ఇప్పటివరకు 8536 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు 2538 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు మీరు కూడా రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రాబోయే రోజులలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన పీ ఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు,ఫహీమ తబస్సుమ్. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు వాసవి భవాని పాల్గొన్నారు.



# మహిళల ఐక్యతతోనే సామాజిక మార్పు సాధ్యం

### ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ.పద్మ

**ఎటపాక,జనవరి 19, ప్రజాజ్యోతి:** సమాజంలో మహిళల మధ్య ఐక్యతను, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఐద్వా నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఐ.పద్మ పేర్కొన్నారు.ఎటపాక మండలం లోని గుండాల కాలనీ గ్రామంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ రోజున ముగ్గుల పోటీలు,వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.యువతను పట్టిపీడిస్తున్న వ్యసనాలు నేటి సమాజంలో గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాల వల్ల యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పద్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఐద్వా అలుపెరగని పోరాటం చేస్తోందని, మహిళలందరూ ఐద్వా పిలుపులకు స్పందించి పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ నెల 25 నుండి 29 వరకు హైదరాబాద్?లో నిర్వహించనున్న ఐద్వా అఖిల భారత 14వ మహాసభలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా 25వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండగ రోజున నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ప్రభావతి ,ద్వితీయ బహుమతి కె.భావన ,తృతీయ బహుమతి కె.సంజన బహుమతులు అందుకున్నారు. ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఐ.వి. కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ మహిళా చైతన్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం గంజి లక్ష్మయ్య, రూప, ఐ.పద్మలతో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు తోట వెంకటరమణ, నడిపింటి చిట్టెమ్మ, ఏసుపాక రమణ, కొత్తపల్లి వెంకటలక్ష్మి మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# అక్షర ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - మార్చి 4 నాటికి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే బాధ్యత వాలంటీర్లదే


### - ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా రూపొందించిన అక్షర ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో మండల.పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సహాయకులు ,ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ,వెలుగు వి. ఓ. ఏ లతో అక్షర ఆంధ్రా కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ మార్చి నెల 4 వ తేదీ నాటికి ప్రతీ ఒక్క నిరక్షరాస్యుడిని అక్షరాస్యుడిగా తీర్చిదిద్దే బాధ్యత వాలంటీర్ లపై ఉందన్నారు. వీరికి వెలుగు వి. ఓ . ఏ లు , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని ఆదేశించారు. సంబంధిత పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ పూర్తి సమాచారాన్ని సంబంధిత యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పి రాజారావు , ఉపాధి హామీ ఏ.పి.ఓ పైల శ్రీనివాస్ రావు , వెలుగు ఏ.పి.ఎం గురుగుబెల్లి శ్యామల రావు ,రమణ మూర్తి ,టి. ఏ లు ,సి.సి లు పాల్గొన్నారు.



# సి ఐ ఎస్ ఎఫ్ ఉద్యోగము సాధించిన విద్యార్థిని ప్రిన్సిపల్ అనంత రామ సుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 19 :** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాల నందు బి ఎస్సి ఎం పీ సీ ఎస్ చదివిన విద్యార్థిని తలారి విక్టోరియా ఈనెల 15 వ తారీఖున విడుదల చేసిన ఫలితాలలో, సి ఐ ఎస్ ఎఫ్ పోలీస్ జాబ్ సెలెక్ట్ కావడం జరిగినది. ఈ సందర్భంగా అనంత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కళాశాల చదివిన ఎంతోమంది ,విద్యార్థిని విద్యార్థులకు టీచర్ జాబ్స్ 18 మందికి అలాగే పోలీసు ఉద్యోగాలు ఐదు మంది విద్యార్థులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనంత డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కొల్లం నరసింహ మరియు శంకరాచారి అధ్యాపక బృందం పాల్గొనడం జరిగినది.




# జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో NTRకునివాళులు



**జనవరి 19 వీసీ పుల్లయ్య ప్రజా జ్యోతి జమ్మలమడుగు :** ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి నివాళులు అర్పించారు. కిలో బియ్యం రూ.2కే పథకాన్ని తెచ్చి దేశ చరిత్రలోనే నిరుపేద ప్రజలకు ఆసరాగా నిలిచారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, శ్రీ గాయత్రి వృద్ధాశ్రమం నందు పండ్లు, బ్రెడ్లు, బెడ్ సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు



**దువ్వూరు,జనవరి 19 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని చిన్న సింగనపల్లె గ్రామ పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలు కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరం లో 16 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 75దూడలకు నట్టల నివారణమందులు, 62సాదారణ చికిత్స,731గొర్రెలు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి సిఐ గోపాలకృష్ణ.





**చింతూరు జనవరి. 19 ప్రజా జ్యోతి :** రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాలపై ప్రజలు యువత అప్రమత్తంగా ఉండా లని చింతూరు సిఐ గోపాలకృష్ణ యువకులను కోరారు. ఏడు గురాళ్లపల్లిలో సోమవారం యువ కులను అప్రమత్తం చేశారు.సెల్ ఫోన్ లో అపరిచిత వ్యక్తుల కు సమాచారం ఇవ్వద్దని, ఫోన్ లొ వచ్చినటువంటి వెబ్ లింక్ లను క్లిక్ చేయవద్దని.ఆన్ లైన్ గేమ్ లకు బెట్టింగ్ లకు దూరంగా ఉం డాలని.మోసగాళ్ల బారిన పడ కుండా ఆధార్ బ్యాంక్ ఎకౌంట్ వివరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వరించారు.తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభ ఆశ జూపే వారి వివరాలను పోలిసులకు తెలిజేయాలని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎసచవతీతీచ రమేష్ ఆధ్వర్యంలోపోలీస్ శాఖ కార్యక్రమాన్ని ఏడుగురాళ్లపల్లి గ్రామంలోయువత తో సభ నిర్వహించారు. అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలు, స్త్రీలపై అఘాయిత్యాలు చేయటం తీవ్రమైన నేరము అనే విషయాలను వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది ఏడుగురాళ్ల పల్లి సర్పంచ్ సవలం సత్తిబాబు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కడప జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బూపేష్ రెడ్డి ని మర్యాద పూర్వంగా కలిసి ఘనంగా సన్మానించిన మండల నాయకులు



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి జనవరి 19 :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డిని మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కడప జిల్లా టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లి కార్జున రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. రాబోవు రోజులలో జిల్లా అధ్యక్షులతో కలిసి జిల్లా స్థాయిలో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాని కానాల మల్లికార్జున్రెడ్డి తెలిపారు. టిడిపి పార్టీ కార్యకర్తలు నాగయ్య, మస్తాన్,పెరుగు నాగేంద్ర, శివయాదవ్, ప్రభాకర్, తధితరులు పాల్గొన్నారు

## నాటు సారా ముఠాపై పోలీసుల దాడులు.

ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో స్పెషల్ రైడింగ్స్.

నలభై లీటర్ల నాటు సారను స్వాధీనం,నలుగురు అరెస్ట్.

అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చర్యలు తప్పవు.ఎస్సై లోకేష్.



**కళ్యాణదుర్గం : జనవరి 19,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కంబదూరు మండలం ఐపార్సపల్లి పరిసర ప్రాంతాల్లో గుట్టుగా నాటు సారా చేస్తూ ఆమ్ముతున్నట్లు,మండల పోలీస్ సిబ్బందికి అందిన సమాచారం మేరకు సోమవారం ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో స్పెషల్ రైడింగ్ నిర్వహించడం జరిగింది.ఈ రైడింగ్ లో సుమారు నలభై లీటర్ల నాటుసారా ను పట్టుబడ్డారు.ఈ క్రమంలో పట్టుబడ్డ వారి వివరాలు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ వివరిస్తూ,ఇందులో నలుగురు ముద్దాయిలు పట్టుబడ్డరని, వీరిలో ముద్దాయిల వివరాలు వారి పేర్లు సాలమ్మ సివి తాండ,కవిత వైసిపల్లి, తిప్పన్న రాళ్లనంతపురం,రమేష్ కురాకుల పల్లి,గ్రామాలకు చెందిన వారని తెలిపారు.వారిపై ఎఫచవతీతీచఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.అదే విధంగా మండలంలో మునుపెన్నడూ ఇటువంటి నాటు సారా మరియు బెట్టింగ్స్,ఇతర అసాంఘిక కార్యకలాపాలకి పాల్పడితే రౌడీషీటర్ ఓపెన్ చేసి కఠిన శిక్షలు పడేలా చేస్తామని తెలుపుతూ,ప్రజలు దయనందిన జీవితంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మీడియాకు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ వెల్లడించారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవము



**ప్రజా జ్యోతి – బ్రహ్మంగారిమఠం (జనవరి 19) :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నేడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆర్యవైశ్య సభ అధ్యక్షులు ఏవి సురేష్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి. మఠం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.ఉదయం నాలుగు గంటలకు శ్రీ వాసవి అమ్మవారికి పంచామృత అభిషేకం, ఉదయం 9 గంటలకు గణపతి రుద్ర నవగ్రహ చండీ హోమము పూర్ణాహుతి ఆశీర్వచనం అనంతరము అన్న ప్రసాద వినియోగము తీర్థ ప్రసాదము కార్యక్రమాలు నిర్వహించబడును. సాయంత్రం నాలుగు గంటలకు అగ్నిగుండ ప్రవేశము నిర్వహించబడుతుందని తెలిపారు. భక్తాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సెక్రటరీ సుంకు సురేష్ బాబు, ట్రెజరర్ డి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సభ్యులు ఉన్నారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళులు అర్పించిన ధర్మతేజ.





**కళ్యాణదుర్గం : జనవరి 19,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కాటా తిమ్మప్ప అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ధర్మతేజ గారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి సూచనల మేరకు గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి,కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని చెప్పిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు,బొమ్మగానిపల్లి మాజీ సర్పంచ్ తిమ్మప్ప చౌదరి,రాజేష్,భీమలింగ,రా జేష్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగవాడలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

పశు సంపదను కాపాడుకోవడమే లక్ష్యం

ఎంపీటీసీ కరకా వెంకటరమణ

**మోతుగూడెం,జనవరి 19, ప్రజాజ్యోతి:** బొడ్డగండి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన గంగవాడలో సోమవారం ప్రభుత్వ ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు.స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పశువైద్య అధికారి వీరేంద్ర ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ శిబిరాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి వీరేంద్ర మాట్లాడు తూ, పశువుల ఆరోగ్యం పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ శిబిరాల ద్వారా పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు, టీకాలు మరియు మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశు సంపదను రక్షించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ వెంకటరమణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థిక ఉన్నతే ధ్యేయం గా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడిని ఆర్థికంగా బలవంతుడిని చేసి, తద్వారా బలమైన రాష్ట్రాన్ని, దేశాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.పశువుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకుని రైతులు పేదరికం నుండి బయటపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పేసా కమిటీ ఉపాధ్యక్షుడు కిముడు సోమనాథ్, శరంకోట వెంకటరెడ్డి, సాదల రాజబాబు పాల్గొన్నారు. అలాగే పాతకోట, కానివాడ, దారగడ్డ, యర్రంరెడ్డిపాలెం గ్రామ పంచాయతీల వెటర్నరీ అసిస్టెంట్లు లోకేష్,గాంధీ, సుబ్బరాజు,వీరభద్రం మరియు స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం పై పంజా

# పేదవాడి గొంతుకగా 'జనతా వారధి

– బిజెపి గుడ్ల రాంబాబు

అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందడమే జనతా వారధి ధ్యేయం!"

-వారధిగా నిలుద్దాం.. ప్రగతిని సాధిద్దాం!"

-సోమవారం రండి.. మీ సమస్యను విన్నవించండి.. పరిష్కారం దిశగా అడుగు వేయండి!"

**జనవరి 19.. (ప్రజాజ్యోతి జీలుగుమిల్లి) :** బీజేపీ 'జనతా వారధి' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం ఒక గొప్ప ముందడుగు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల బీజేపీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు ఈ దిశగా చురుకైన పాత్ర పోషించడం అభినందనీయం.?ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధి అవసరం. ఈ 'జనతా వారధి' ఏయే అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తుందో ఇక్కడ చూడవచ్చు. జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న " జనతా వారధి "కార్యక్రమాన్ని మండలంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు..



**జనతా వారధి – ప్రధాన లక్ష్యాలు :**క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీరు, రోడ్లు, సాగునీరు వంటి మౌలిక వసతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం.

ప్రభుత్వ పథకాల చేరవేత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించడం.

**అధికారులతో సమన్వయం:**

ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం లభించేలా ఒత్తిడి తీసుకురావడం.

ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం మరియు వారి హక్కుల కోసం పోరాడటం.

ప్రజల గొంతుకగా నిలవడమే నిజమైన రాజకీయం. జీలుగుమిల్లి మండలంలో ప్రతి పేదవాని సమస్యకు పరిష్కారం చూపే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది."

**– గుడ్ల రాంబాబు**

ల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సామాన్యులకు భరోసా లభిస్తుంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న జీలుగుమిల్లి వంటి మండలాల్లో ఈ 'వారధి' మరింత కీలకం కానుంది.

## విశ్వకవి యోగివేమన జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని.

ఐక్యరాజ్య సమితి యూనెస్కో విభాగం ప్రపంచ బాషా గొప్ప కవుల్లో యోగివేమనను గుర్తించడం గర్వకారణం...అమిలినేని.

**కళ్యాణదుర్గం : జనవరి 19,(ప్రజా జ్యోతి).డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లిలో యోగివేమన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తోంది.చేనేత,బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి,ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు,స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్,జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజుతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ విశ్వకవిగా యోగివేమనకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని ఇప్పటికే ఐక్యరాజ్య సమితి యూనెస్కో విభాగం ప్రపంచ బాషా కవులలో యోగివేమనను గుర్తించడం మనమందరం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు. విశ్వకవి యోగివేమన సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలు,మూఢ విశ్వాశాలపై పద్యరూపంలో పాడుతూ వాటిని రూపుమాపెందుకు గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి జ్ఞాన భోద చేసి విశ్వ కవిగా ప్రసిద్ధి చెందారని అలాంటి మహనీయుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.



## వ్యక్తిత్వ వికాసం, నైపుణ్య శిక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**విద్యార్థులలో నైపుణ్య శిక్షణ, వ్యక్తిత్వ వికాసం పై పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత మన్యం జిల్లా పాసిపెంట నుండి బెంగళూరు వరకు ఎదిగిన అంతర్జాతీయ జ్యువెలర్స్ డిజైనర్, గిరిజనుల ఆశాజ్యోతి ఎం .పార్వతి గారు ఈరోజు పొందూరు డిగ్రీ కళాశాలను సందర్శించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థులతో తన జీవితంలోని కష్టాలను ఎగుడుదిగుడ్లను వాటి నుండి ఎదిగిన విధానాన్ని వివరిస్తూ బాధ్యతాయుత విద్యార్థిని విద్యార్థుల దశ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ని కష్టాలు వచ్చినా లక్ష్యం వైపు ఎలా ఎదగాలో విద్యార్థులతో ముచ్చటించారు. దీనితోపాటు వ్యక్తిత్వ వికాసం పై నైపుణ్యాల పెంపుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన మౌలిక వసతులు అభివృద్ధి గురించి భారీ విరాళాన్ని ప్రకటించారు . అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు యూత్ లెజెండ్ అయిటువంటి ఎం. పార్వతిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యు.బి.ఐ జ్యువెలర్స్ డిజైనర్ ఎం. పార్వతి ని కళాశాల బోధన , బోధనేతర విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## మడకశిరలో ఘనంగా వేమన జయంతి వేడుకలు

వేమన తత్వం నేటికీ మార్గదర్శకం

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 19: మడకశిర ఇంచార్జ్ :** మడకశిర పట్టణంలో మహాకవి యోగి వేమన జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమం ఆత్మీయతతో, ఆలోచనాత్మకంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వేమన తత్వాన్ని సమకాలీన సమాజానికి అన్వయిస్తూ ప్రసంగించారు."వేమన పద్యాలు సామాన్యుడి జీవన వేదం. ఆయన రచనలు నేటికీ సామాజిక మార్గదర్శకాలు. వేమన తత్వం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో ఆచరణకు రావాలి," అని తిప్పేస్వామి స్పష్టం చేశారు. వేమన పద్యాలు నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కూడా దిక్సూచిలా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు.వేమన కాలంలో సమాజం కుల, మత, ఆచారాల పేరుతో తీవ్ర అసమానతలతో నిండిపోయి ఉండగా, ఆ వ్యవస్థను ప్రశ్నించే ధైర్యం రాజులకు, పండితులకు లేకపోయినప్పటికీ, వేమన మాత్రం తన పదునైన పద్యాలతో ఆ వ్యవస్థపై విరుచుకుపడ్డారని తిప్పేస్వామి గుర్తు చేశారు. "కులము హెచ్చు తగ్గు గొడవలు పనిలేదూ" వంటి పద్యాల ద్వారా వేమన సమానత్వాన్ని ప్రతిపాదించారని, ఆయన తత్వం నేటికీ సమాజానికి అవసరమైందని పేర్కొన్నారు.వేమన విద్యను కేవలం అక్షరజ్ఞానంగా కాకుండా, ఆచరణాత్మకంగా చూడాలని, జ్ఞానం వినయానికి దోహదపడాలని విశ్వసించారని తిప్పేస్వామి వివరించారు. "నేడు డిగ్రీలు పెరుగుతున్నా, సామాజిక బాధ్యత తగ్గిపోతోంది. ఇది వేమన శతాబ్దాల క్రితమే హెచ్చరించిన విషయం," అని ఆయన వ్యాఖ్యానించారు.వేమన తన పద్యాల్లో పాలనా వ్యవస్థలపై కూడా విమర్శలు గుప్పించారని, ప్రజలను మోసం చేసే నాయకత్వాన్ని ప్రశ్నించారని తిప్పేస్వామి గుర్తు చేశారు. "ఈ రోజు ప్రజాస్వామ్యంలో కూడా వేమన ప్రశ్నలే ఇంకా సజీవంగా నిలుస్తున్నాయి," అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వేమన జయంతిని కేవలం ఒక తంతుగా కాకుండా, సమానత్వం, మానవతా విలువలకు అంకితమైన అభ్యుదయ దినంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందని తిప్పేస్వామి పిలుపునిచ్చారు. "వేమన గతానికి చెందిన కవి కాదు. వర్తమానాన్ని ప్రశ్నించే స్వరం. ఆయన కలలు నేటి సమాజ నిర్మాణానికి మూలసూత్రాలు కావాలి," అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, సుబ్బారెడ్డి, మడకశిర రెడ్డి సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేమన పద్యాలపై విద్యార్థుల ప్రదర్శనలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, వేమన తత్వాన్ని పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పరిచయం చేయాలని, ఆయన పద్యాలను నిత్యజీవితంలో ఆచరించాలన్న సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో వేమన తత్వాన్ని ప్రాతినిధ్యం వహించే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.

# గౌరీదేవిపేట పాఠశాలకు మహర్దశ!

**ఉప ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చొరవతో ఏడేళ్ల సమస్యకు పరిష్కారం**
**ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత ఖర్చుతో అభివృద్ధి పనులు**
**జేఈ సమక్షంలో పాఠశాల భవనాల క్షేత్రస్థాయి పరిశీలన**
**నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశాలు**
**సమిష్టి కృషితో గౌరీదేవిపేట పాఠశాల అభివృద్ధికి మద్దతు**





**ఎటపాక,జనవరి 19, ప్రజాజ్యోతి:** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటపాక మండల ఉప ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు తీసుకున్న నిర్ణయం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలంగా పెండింగ్?లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయన శ్రీకారం చుట్టారు.గత ఏడు సంవత్సరాలుగా గౌరీదేవిపేట ఉన్నత పాఠశాల అనేక సమస్యలతో సతమతమవుతోంది.భవన మరమ్మతులు,కనీస వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారు. ఎట్టకేలకు ఉప ఎంపీపీ చొరవతో ఈ సమస్యలకు మోక్షం లభించింది.ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, విద్యార్థుల ఇబ్బందులను గమనించిన మంగేశ్వరరావు తన సొంత నిధులతో సోమవారం పాఠశాల మరమ్మతులకు అవసరమైన సామగ్రిని తరలించారు.తన సొంత ఖర్చుతో అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. 'నాడు-నేడు' పథకం కేవలం ప్రచారానికే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో నామమాత్రంగా పనులు చేసి విద్యార్థులను వంచించారని మంగేశ్వరరావు మండిపడ్డారు.మండల పరిషత్ జేఈ రామయ్యతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని మంగేశ్వరరావు పరిశీలించారు.భవనాల పటిష్టతను, గదుల స్థితిగతులను జేఈకి వివరించారు.నిబంధనల ప్రకారం పనులు అత్యంత పారదర్శకంగా జరగాలని అధికారులను కోరారు.పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి గుత్తేదారు సురేష్?కు కీలక ఆదేశాలు జారీ చేశారు.పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.పాఠశాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలవల శివ కనకరాజు,ఉప సర్పంచ్ మడకం నరసింహారావు,తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు అమవరపు రాము,ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి తమ మద్దతు ప్రకటించారు.

# అమరాపురం వ్యవసాయ కేంద్రంలో చైర్మన్ సందర్శన

**- లక్ష్మీనారాయణకు ఘన సన్మానం**
**- సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 19: మడకశిర ఇన్చార్జ్ :** అమరాపురం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం కార్యాలయాన్ని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా మండల సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్. గణేష్ చైర్మన్?ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి కార్యదర్శి విరుపసముద్రం మంజన్న, వలస పంచాయతి కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, బీసీ సెల్ కార్యదర్శి రామ్మూర్తి, కో క్లస్టర్ ప్రతినిధులు చన్నప్ప, రఘు, శివ తదితరులు పాల్గొన్నారు.కార్యాలయ అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలందించడంపై చర్చలు జరగిన ఈ సందర్శన సందర్భంగా, స్థానిక నాయకులు చైర్మన్?కు తమ అభినందనలు తెలియజేశారు. వ్యవసాయ సహకార రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చైర్మన్ వివరించారు.


# అమ్మవారి చల్లని ఆశీస్సులు గ్రామస్తులపై ఎల్లవేళలా ఉండాలి

**- బాల అన్నమ్మ తల్లి పేరంటాలు సంబరాలలో పాల్గొన్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**
**- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**
**- కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న తమ్మినేని**









**సంతకవిటి ,ప్రజాజ్యోతి న్యూస్:** విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సురవరం గ్రామంలో గ్రామదేవత బాల అన్నమ్మ తల్లి పేరంటాల సంబరాలలో మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,శ్రీకాకుళం వైయస్సార్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. గత మూడు రోజులుగా నిర్వాహకులు గ్రామ దేవత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సోమవారం నాడు తమ్మినేని సీతారాం తన సతీమణి వాణీ సీతారాం , తనయుడు చిరంజీవి నాగ్ తో కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు , గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు ముందుగా తమ్మినేని కి స్వాగతం పలికారు .అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం ,వాణీ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి , అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండలం వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు

# 23న మడకశిరలో భారీ బహిరంగ సభ

**10 వేల ఇళ్లకు పట్టాలు -- 100 స్మశానాల అంకితం**
**టిడిపి నేత తిప్పేస్వామి సభ ఏర్పాట్ల పరిశీలన**
**జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా**



**మడకశిర, జనవరి 19 (ప్రజా జ్యోతి): మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 23వ తేదీన జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. ఈ సభను యువనేత, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల ఇళ్లకు పట్టాల పంపిణీ, 100 స్మశాన వాటికలను గుర్తించి గ్రామాలకు అంకితం చేయడం వంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ హాజరవుతారు.కూటమి నేతలు ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ ఏర్పాట్లలో రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్త సాబ్, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కౌన్సిలర్లు ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, జయరాం, వెంకటేష్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మడకశిరలో జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయనుంది.

# ఫిబ్రవరి 19న రాయచోటి వీరభద్ర స్వామి జాతర

**వీరభద్ర స్వామి జాతరకు మంత్రికి ఆహ్వానం**
**వీరభద్ర స్వామి జాతరకు కర్ణాటక మాజీ కేంద్ర మంత్రి, బిజెపి ఎమ్మెల్యే బసవన్న గౌడ్ రాక**



**రాయచోటి, జనవరి 19 ప్రజా జ్యోతి :** ఫిబ్రవరి 19వ తేదీన రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నందు జరుగు జాతర, మరియు ధర్మ సభకు హాజరుకావాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి కర్ణాటక సాంస్కృతిక సమితి సభ్యులు సోమవారం మంత్రి నివాసం నందు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక కేంద్ర మాజీ మంత్రి మరియు ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే బసవన్న గౌడ్ హాజరు కావడం జరుగుతుందన్నారు. వీరభద్ర స్వామి జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందని భక్తులకు తగు వసతులు ఏర్పాటు చేయాలని మంత్రివర్యులను కోరారు. ఇందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని, వీరభద్ర స్వామి జాతరకు తప్పక హాజరవుతారని మంత్రి వారికి తెలిపారు.

# మదనపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం పై ఏసీబీ దాడులు

**గుర్రంకొండలోని ప్రైవేట్ స్కూల్ యజమాని వద్ద రూ 40వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ డీఈఓ కార్యాలయం ఏడి రాజశేఖర్, సినియర్ అసిస్టెంట్ మున్నా**



**అన్నమయ్య జిల్లా జనవరి 19 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లాలో ఏసీబీ అధికారులు సోమవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. మదనపల్లి జిల్లా డిఇఓ కార్యాలయ ఏడి రాజ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ మున్న లు గుర్రంకొండ ఏబిసి స్కూల్ కరస్పాండెంట్ శేషాద్రి నాయుడు దగ్గర 40 వేల లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మరికొంత సేపట్లో నిందితుల అరెస్టు, దాడులకు గల కారణాలను వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు మీడియాకు తెలిపారు.

# తుగ్గలి లో పశువులకు ఆరోగ్య సంరక్షణకై వైద్య శిబిరం

**వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణ**




**తుగ్గలి జనవరి 19 ( ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తుగ్గలి మండల కేంద్రంలో సోమవారం పశు వైద్య శిబిరాన్ని వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణ ప్రారంభించారు. పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు టీకాలు, వ్యాక్సిన్లు కూడా అందించారు. పాడి రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నెల 19 నుంచి 31 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా పశువులను పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు అందిస్తారు. గర్భ కోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. మూగజీవాలతో నట్టల నివారణ మందులు తాగిస్తారు. పశు పోషకులు, జీవాల పెంపకందారులకు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన కల్పించనున్నారు. ' పశు వైద్య శిబిరాలు ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నాం. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**పశు బీమాతో రైతుకు ధీమా :** ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన పశు బీమా పథకం తిరిగి ప్రారంభం కాబోతోంది. గత ప్రభుత్వం మృతి చెందిన పశువులకు కేవలం నష్టపరిహారం మాత్రమే ఇవ్వగా కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి బీమా పథకం ప్రారంభానికి చర్యలు తీసుకుంది. ఇదే సమయంలో రైతులకు ఆర్థికంగా భారం కాకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 85 శాతం రాయితీతో ఈ బీమా పథకాన్ని వర్తింప చేయనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం కాబోతున్న పశు వైద్య శిబిరాల్లో ఈ బీమా పథకానికి సంబంధించిన ప్రీమియం వసూలు చేయనున్నారు. ఉత్పాదక దశలో ఉన్న, ఒకసారి ఈనిన 2-10 సంవత్సరాల ఆవులు, 3-10 సంవత్సరాల మేలు జాతి(సంకర జాతి/దేశీయ) గేదెలకు రూ.30వేల, నాటు పశువులకు ఒక్కొక్కదానికి రూ.15 వేలు పశు బీమా చెల్లిస్తారు. ఒకటిన్నర సంవత్సరాలు పైబడిన మేలు జాతి (సంకరజాతి/దేశీయ) ఎద్దులు, దున్నలకు రూ.30 వేలు, 2 సంవత్సరాలు పైబడిన నాటు ఎద్దులు, దున్నలకు ఒక్కొక్కదానికి రూ.15 వేలు బీమాను చెల్లిస్తారు. రూ.30 వేలు విలువైన పశువుకు బీమా ప్రీమియం 1920 చెల్లించాలి. దీనిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 85 శాతం వాటాగా రూ.1632లు భరిస్తాయి. మిగిలిన కేవలం రూ.288 (15 శాతం రైతు వాటా) పశుపోషకులు చెల్లించాల్సి ఉంటుంది.

# భూ సర్వే నిర్వహణ రైతులు అనుగుణంగా జరిపించండి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి**



**రాయచోటి జనవరి 19 ప్రజా జ్యోతి :** గతంలో జరిగిన భూ సర్వే కరెక్టు కాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు హరినాధ నాయుడు అంజాద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఈరోజు రాయచోటి రెవెన్యూ అధికారి ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేశారు ఈ వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలు రంగారెడ్డి తెలియజేస్తూ గతంలో భూ సర్వే చేసి ఒక తవకలు చేసిన దాని వలన గ్రామాలలో కచ్చులు పెంచడమే ధ్యేయంగా అప్పుడు చేసినటువంటి అధికారులు ఒక సర్వే నెంబర్లు నలుగురు రైతుల ఉంటే ఇద్దరికి మాత్రమే తెలియజేసి మరి ఇద్దరికీ తెలియకుండా భూ సర్వే చేసి అక్కడికి వచ్చినటువంటి ఇద్దరికి రైతులకు మాత్రమే ఆన్లైన్లో చేసి ఇన్ఫర్మేషన్లు తెలియకుండా ఉన్న రైతులు మాత్రమే ఇప్పుడు మళ్లీ రీ సర్వే జరుగుతుందని ట్రై చేస్తున్నారు గతం మాదిరి ఇప్పుడు కూడా అదే విధంగా కొనసాగించకుండా మండల స్థాయి నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ కూడా పలాని రోజున పలాని గ్రామానికి వస్తున్నాం అలా అని ఊరుకోస్తున్నామని అక్కడ ఉండబడినటువంటి రైతులందరికీ కూడా తెలియజేసి భూ సర్వే చేస్తే బాగుంటుందని మేము తెలియజేస్తున్నాం ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులకు మీటింగులు పెట్టి వారికి ఏ విధంగా చేయాలని మీరు తెలియజేస్తే బాగుంటుందని మరొకసారి మేము తెలియజేస్తున్నాం గతం మాదిరే ఇప్పుడు కూడా అదే జరిగితే మేము రైతు సంఘం గా అన్యాయము జరిగిన రైతుల ఎన్నంటుండి రైతులకు న్యాయం చేసే విధంగా పోరాటాలు చేస్తామని మరొకసారి ఆర్డిఓ గారికి తెలియజేశారు

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీఐ కన్నపరాజు సూచనలు



**కూనవరం,జనవరి 19 ప్రజాజ్యోతి :** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు,ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని ఎటపాక సర్కిల్ ఇన్?స్పెక్టర్ కన్నపరాజు సూచించారు. సెల్?ఫోన్?ల ద్వారా అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని, ఫోన్?కు వచ్చే అనుమానాస్పద వెబ్ లింకులను క్లిక్ చేయవద్దని ఆయన హెచ్చరించారు.ఆన్?లైన్ గేమ్స్, బెట్టింగ్?లకు దూరంగా ఉండాలని, మోసగాళ్ల బారిన పడకుండా ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాల విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపే వ్యక్తుల వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని ఎటపాక సీఐ కన్నపరాజు నేతృత్వంలో, కూనవరం ఇన్?చార్జి ఎస్?ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు,పశు ఇన్సూరెన్స్ ప్రారంభం

చెలికాని ఉమామహేశ్వరరావు



**కూనవరం,జనవరి 19, ప్రజాజ్యోతి:** కూనవరం మండలంలో పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాలు మరియు పశువులకు ఇన్సూరెన్స్ పథకాన్ని సోమవారం ప్రారంభించిందని తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వర రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనలో పశువులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య శిబిరాలు అందుబాటులో ఉంటాయని, అలాగే పశువులకు ఇన్సూరెన్స్, దానా వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. పశువుల ఆరోగ్యంలో ఎలాంటి సమస్యలు కనిపించినా వెంటనే వైద్య శిబిరాలకు తీసుకువెళ్లి చికిత్స చేయించుకోవాలని రైతులకు సూచించారు.అలాగే గ్రామాల్లో పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వెటర్నరీ అసిస్టెంట్లకు సూచిస్తూ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

# గ్రామ,వార్డు కమిటీల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాలి

మాజీ ఎంపీ తలారి రంగయ్య.



**కళ్యాణదుర్గం : జనవరి 19,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణంలో వైసీపీ పార్టీ కార్యాలయం నందు అందుబాటులో ఉన్న ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ,వైసీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ మరియు వార్డు స్థాయి కమిటీల నియామక ప్రక్రియను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.వారు వివరిస్తూ,కమిటీల ఏర్పాటులో జాప్యం చేయకుండా,సమర్థులైన వారికి అవకాశం కల్పించాలని సూచించారు.నియమించిన కమిటీల వివరాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని,దీనివల్ల పార్టీ యంత్రాంగానికి,క్షేత్రస్థాయి కార్యకర్తలకు మధ్య సమన్వయం పెరుగుతుందని పేర్కొన్నారు.మరియు రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియను ముగించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్లు ఐ సుధీర్,ఎంఎస్.హనుమంతరాయుడు,పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి,గోళ్ళ సూరి మరియు పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చింతూరు ఏరియా ఆసుపత్రి (100 పడకలు) ఏర్పాటుకు అనుమతులనిస్తూ ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ




**చింతూరు జనవరి 19 ప్రజాజ్యోతి :** గత ఆగస్ట్ నెలలో, చింతూరు జ౦జను 50 పడకల నుండి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తూ, రూ33.54కోట్ల నిధుల కేటాయింపు జరిగేలా, 56 పోస్టను మంజూరు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.నాటి నుండి, రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఆలస్యం అవుతూ ఉండడంతో 100 పడకల అప్గ్రేడేషన్, 56 పోస్ట మంజూరు అమలు పెండింగ్లో ఉంది. నేడు రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి చింతూరు జ౦జను 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తూ, అవసరమయ్యే ఆర్థిక వనరులు రూ3,44,29,032 నిధుల కేటాయింపు చేస్తూ, 100 పడకల ఆసుపత్రి నిర్వహణకు అవసరయ్యే 94 ఉద్యోగుల కోసం, ప్రస్తుతం ఉన్న 39 పోస్టకు అదనంగా 56 పోస్టను, పదోన్నతి / ప్రత్యక్ష నియామకం / కాంట్రాక్ట్ / అవుట్సోర్సింగ్ విధానంలో నియమించేలా అనుమతిస్తూ, ఆదేశాలు జారి చేశారు.

# ఎమ్మెల్యే రంపచోడవరం మిర్యాల శిరీష భాస్కర్ కృషి వల్లే 100 పడకల ఆసుపత్రి




**చింతూరు జనవరి 19 ప్రజాజ్యోతి:** చింతూరులో 100 పడకల ఆసుపత్రి అప్గ్రేడ్ చేయడం పట్ల ప్రభుత్వానికి చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు జమాల్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపరిచేందుకుగాను అత్యధిక శాతం ఆదివాసీలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు 50 నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్రేట్ చేయటం హర్షించదగిన విషయమని చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన వంద పడకల ఆసుపత్రిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఏజెన్సీ మన్య ప్రాంతానికి వైద్య పరంగా ఎంతో మేలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు చికిత్సలు అందించటంలో ప్రముఖ పాత్ర కనబరుస్తుందని ఈ వంద పడకల ఆసుపత్రి నీ అందరూ సద్వినియోగం చేసుకొని సేవలు అందుకోవాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా ప్రజలను కోరుతూ 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసేందుకు కృషి చేసిన రంపచోడవరం యమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ ,ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి
భూ సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు

భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జనవరి 19 ప్రజా జ్యోతి :** రాయచోటి రూరల్ మండల పరిధిలోని పెమ్మాడపల్లెలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఏ ఒక్కరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు అనే కార్యక్రమం ద్వారా బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవిన్యూ క్లినిక్ అనే కాన్సెప్ట్ తో ప్రతి జిల్లా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావున రెవెన్యూ అధికారులు బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా భూ సమస్యలు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని మంత్రివర్యులు తహసీల్దార్, ఆర్ ఐ, వీఆర్వో లకు దిశా నిర్దేశం చేసి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం


మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి నివాసం నందు ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు



**చిన్నమండెం జనవరి 19 ప్రజా జ్యోతి :** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేసి పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు.. జిల్లా నలుమూలల నుంచి ప్రజా దర్బార్ కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ మంత్రివర్యులు ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మంత్రివర్యులు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# ఆదర్శ నియోజకవర్గంగా రాయచోటి అభివృద్ధి ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు

పెమ్మాడపల్లె గ్రామంలో రూ . 21 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జనవరి 19 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి రాయచోటిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి రూరల్ పరిధిలోని పెమ్మాడపల్లి గ్రామంలో రూ .13 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు, రూ.8 లక్షలతో నిర్మించిన మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను మంత్రివర్యులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రాయచోటి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండడానికి అవసరమైన గ్రామాలలో బోరు వేసి పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాయచోటి హెడ్ క్వార్టర్ నుంచి ప్రతి మారుమూల గ్రామానికి సిమెంటు రోడ్లు వేయించి గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు పెమ్మాడపల్లి గ్రామంలో రూ.21 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్లు, మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ వాసు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికుడు ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన





**తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు**

**వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**యోగివేమన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన అని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కొనియాడారు. సోమవారం యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి గారు యోగి వేమన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితమే సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, యోగి వేమన మన జిల్లాకు చెందిన వ్యక్తి కావడం గర్వకారణమన్నారు. విశ్వదాభిరామ వినురవేమా అంటూ ఆయన చెప్పిన నీతి సూత్రాలు అనుసరణీయమన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన సచివాలయ ఉద్యోగులు



**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ బొమ్మ ఎదుట నిరసన కడపలో మరణించిన ఏఎనచవతీతీచం జి విజయ కుమారి మృతికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో గాంధీ బొమ్మ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా జేఏసీ కన్వీనర్ మస్తాన్ కో కన్వీనర్ నాగార్జున పట్టణ జేఏసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత నెలలో 12 మంది మరణించారని మళ్లీ ఇదే పునరావృతం అవుతుందని ఈ మృతులపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ చేసి ఒత్తిడి చేసే అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు కొంతమంది అధికారుల తీవ్ర ఒత్తిడి కారణంగానే ఉద్యోగులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు సోకాజులు మెమోలు సస్పెన్షన్ల పేరుతో మానసిక వేదన గురి చేస్తున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని మానవత్వంతో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు

# అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

**తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి**



**దువ్వూరు, డిసెంబరు 19 ( ప్రజా జ్యోతి )** మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమస్యలను అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలని దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి అధికారులకు సూచించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల మండల అధికారులు అధికారులకు నిర్ణిత సమయంలో పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మీనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మీకోసం కార్యక్రమంలో 4 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు.

# పాలకొల్లులో మార్చి 13 నుండి జాతీయస్థాయి నాటికల పోటీలు.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 19. :** పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో వచ్చే మార్చి నెల 13, 14, 15 తేదీలలో పాలకొల్లులో 17 వ జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహించనున్నట్లు పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ, కార్యదర్శి జక్కంపూడి కుమార్ తెలిపారు. మూడు రోజుల పాటు జరుగ నున్న ఈ జాతీయస్థాయి నాటికల పోటీలలో మొత్తం ఎనిమిది నాటికలు ప్రదర్శించబడతాయని వారు తెలిపారు. పోటీలలో ప్రదర్శింపబడే నాటికల వివరాలను సంస్థ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాస్ చౌదరి , వ్యవస్థాపక కార్యదర్శి మానాపురం సత్యనారాయణ లు తెలిపారు. మార్చి 13 శుక్రవారం.అరవింద ఆర్ట్స్, తాడేపల్లి వారి "దేవుణ్ణి చూశా"రచన: వై. భాస్కరరావుదర్శకత్వం: గంగోత్రి సాయి ఉషోదయ కళానికేతన్, కత్రపాడువారి "మంచి మనసులు"రచన, దర్శకత్వం: చెరుకూరు సాంబశివరావు నాటికలు మార్చి 14శనివారం సాంస్కృతిక సమితి, విజయవాడ వారి "మమ్మల్ని బతకనివ్వండి" రచన, దర్శకత్వం: సుఖమంచి కోటేశ్వరరావుచైతన్య కళాభారతి, కరీంనగర్ వారి " ఖరీదైన జైళ్ళు"రచన: పరమాత్ముని శివరాందర్శకత్వం: మంచాల రమేష్పరమాత్ముని ఆర్ట్స్, హైదరాబాద్ వారి "ఎక్కడో ఏదో " రచన, దర్శకత్వం: పరమాత్ముని శివరాంనాటికలుమార్చి 15 ఆదివారం అభినయ ఆర్ట్స్, గుంటూరు వార "సహన" రచన: స్నిగ్ధదర్శకత్వం: ఎన్. రవీందర్ రెడ్డి గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ వారి " అమ్మ చెక్కిన బొమ్మ"రచన: జ్యోతిరాజ్ బీశెట్టి.దర్శకత్వం: డాక్టర్ గోవాడ వెంకట్హర్ష క్రియేషన్స్, విజయవాడ వారి " భువి కోరని భ్రమణం"(ప్రత్యేక ప్రదర్శన)రచన: శ్రీ తాళాబత్తుల వెంకటేశ్వరరావుదర్శకత్వం: శ్రీ కత్తి శ్యాం ప్రసాద్. నాటికలు ప్రదర్శింపబడతాయనిఈ నాటికలన్నీ సందేశాత్మకంగా ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉంటాయని వారు తెలిపారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం జనవరి 19 ప్రజా జ్యోతి :** పారిశుద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో చెత్త సేకరణకు కేటాయించిన నూతన ఆటోను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పంచాయతీకి ఆటో రిక్షాలు ఏర్పాటు చేసి చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# భగవాన్‌పురం గ్రామానికి పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించిన ఘనత మా పాలకవర్గానిదే:



**సర్పంచ్ నాగమణి**

**కూనవరం,జనవరి 19, ప్రజాజ్యోతి:** కూనవరం మండలం పెద్ద ఆర్కుర్ గ్రామపంచాయతీ పరిధిలోని భగవాన్‌పురం గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. డైరెక్ట్ పంపింగ్ ద్వారా మంచినీటి సరఫరా చేసే కార్యక్రమాన్ని సర్పంచ్ నాగమణి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ, భగవాన్?పురం గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.అయితే పెద్ద ఆర్కుర్ గ్రామపంచాయతీలో తమ పాలకవర్గం ఏర్పడిన అనంతరం ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఈ క్రమంలో అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సహకారం కూడా తీసుకున్నామని ఆమె గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రారంభించిన డైరెక్ట్ పంపింగ్ లైన్ ద్వారా గ్రామానికి నిరంతరంగా త్రాగునీరు అందించేందుకు గ్రామపంచాయతీ 15వ ఫైనాన్స్ నిధులను వినియోగించి ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూనవరం మండల సీపీఎం నాయకులు బాబు బొౖరయ్య, స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరులో రెవిన్యూ క్లినిక్ నిర్వహణ

**రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి**

**ఆప్యాయంగా రైతులను పలకరింపుతో - అధికారులు**

**రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఆర్డీవో జాన్ ఇర్విన్**



**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** :వల్లూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి కలిసి రైతుల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రెవిన్యూ క్లినిక్?కు మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. రైతులతో నేరుగా మమేకమై, వారి సమస్యలను ఓపికగా వింటూ, అక్కడికక్కడే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించారు. కొంతమంది రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద స్థాయిలో ఉన్న సమస్యలపై కూడా రైతులతో సమీక్ష నిర్వహించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని ఆర్డీవో, తహసీల్దార్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సోమవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహిస్తూ, అన్ని రెవిన్యూ శాఖల సిబ్బందిని ఒకచోటకు చేర్చి రైతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కలెక్టర్ ఆదేశాలతో వల్లూరు లో నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఒక వృద్ధురాలైన రైతు మహిళ తన భూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకురాగా, ఆర్డీవో జాన్ ఇర్విన్, తహసీల్దార్ శ్రీవాణి ఆప్యాయంగా పలకరిస్తూ ఆమెను కూర్చోబెట్టి, సమస్యను పూర్తిగా విన్నారు. అవసరమైన రికార్డులు పరిశీలించి ఆమె సమస్యను పరిష్కరించడంతో ఆ వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.ఈ సంఘటన రెవిన్యూ క్లినిక్?కు ప్రత్యేక హైలెట్?గా నిలిచింది. ఈ సందర్భంగా కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, చిన్న సమస్యలైనా, పెద్ద సమస్యలైనా రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవిన్యూ క్లినిక్ ద్వారా నేరుగా పరిష్కారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని అర్జీలను దశలవా రీగా పరిశీలించి తప్పకుండా పరిష్కరిస్తాం అని తెలిపారు. తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ రైతుల సమస్యలు మా సమస్యలే. భూ రికార్డులు, పట్టాలు, మార్పులు, వివాదాలు వంటి అంశాలపై రైతులకు న్యాయం చేయడమే మా బాధ్యత అని ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించాం అన్నారు. మిగిలిన అన్ని భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. రెవిన్యూ క్లినిక్ ద్వారా రైతులకు నమ్మకం పెరుగుతోందని, అధికారులు నేరుగా సమస్యలు వింటూ పరిష్కరిస్తుండటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారంటూ ఈ కార్యక్రమం వల్ల రైతులకు ఎంతో ఊరట లభించిందని కొంతమంది రైతులు చెప్పుకొచ్చారు, ఈ కార్యక్రమంలో డిటిలు లక్ష్మమ్మ, పార్వతి, మండల సర్వేర్ సుబ్బన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, వీఆర్వోలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక ను అత్యాచారం చేసిన కేసులో తీర్పు

## ముద్దాయి కి 10 సంవత్సరాలు కారాగార శిక్ష మరియు రూ. 2500/- జరిమానా



**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషను లో 2014లో నమోదైన పోక్సో కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు కారాగార శిక్ష, 2500/- జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు 3వ అడిషనల్ ఇంచార్జ్ జడ్జి ఎస్. ప్రవీణ్ కుమార్ సోమవారం తీర్పు ఇచ్చారు. ముద్దాయి ప్రొద్దుటూరు టౌన్ ఇందిరానగర్ కు చెందిన గుడిమే అశోక్ కుమార్ 2014 డిసెంబర్ 11వ తేదీన 13 సంవత్సరాల మైనరు బాలికను మభ్యపెట్టి బలవంతంగా ముద్దు పెట్టినాడని, వెంటపడుతున్నాడని అవమానం భరించలేక కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుందని మైనర్ బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చలపతి కేసు నమోదు చేయగా, స్పెషల్ అడిషనల్ పిపి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేయడంలో కృషి చేసిన పూర్వ డీఎస్పీ భావన, ఇప్పటి ఏఎస్పీ విభూషణ కృష్ణ, ప్రస్తుత సి.ఐ నాగభూషణం, రూరల్ ఎస్సై 1 అరుణ్ రెడ్డి, ఎస్సై 2 కె.సి రాజు సార్, కోర్ట్ మానిటరింగ్ ఏ.ఎస్.ఐ ఎ.నాగేంద్ర, ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ వెంకటయ్య లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఈనెల 23, 24, 25 తేదీల్లో ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : జనవరి 23, 24, 25 తేదీల్లో జిల్లాలో జరగనున్న దీనీ ఇజ్తెమా కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆరచవతీతీచస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఇస్తేమా కార్యక్రమ నిర్వహణా ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి అత్యంత ప్రాధాన్యతతో ఈసారి కడప జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఈ నెల 23,24,25 తేదీల్లో కడప సమీపంలోని కొప్పర్తి పారిశ్రామిక వాడ వద్ద 350 ఎకరాల విస్తీర్ణంలో జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యవర్గ కమిటీ సభ్యులు అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు అధికారులు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి త్రాగునీరు, విద్యుత్, మెడికల్, ట్రాఫిక్, బందోబస్తు, ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ తదితర మౌలిక అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏ ఎస్పీ ప్రకాశ్ బాబు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసి జెడచవతీతీచం శ్రీనివాస మూర్తి, డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎసచవతీతీచ రమణ, ఆర్డబ్ల్యుఎస్ ఎసచవతీతీచ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎసచవతీతీచ జి.చంద్రశేఖర్ తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు లేక విద్యార్థులు --ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : కడప జిల్లా కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద గత 30 నిమిషాలకుపైగా బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులు సమయానికి చేరలేని పరిస్థితి ఏర్పడింది. ఉదయం వేళ కావడంతో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో, బస్సులు నిలిపివేయబడటం లేదా ఆలస్యం కావడం వల్ల ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని గమనించిన ప్రజలు, సంబంధిత ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి అదనపు బస్సులు ఏర్పాటు చేసి రాకపోకలను సజావుగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జనవరి 21 తేదీ నుండి 24 వ తేదీ వరకు మరియు 28,29 వ తేదీలలో జరుగు జేఈఈ మెయిన్ పరీక్షల నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**జనవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారిచే నిర్వహిస్తున్న కంప్యూటర్ బేస్డ్ పరీక్షలలో జేఈఈ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని పీజిఆరచవతీతీచస్ సమావేశం మందిరం నందు జేఈఈ మెయిన్స్ పరీక్షల నిర్వహణ కు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈనెల 21 నుండి 24 వరకు మరియు 28,29 తేదీలలో నిర్వహించే పరీక్షల నిర్వహణ లో భాగంగా వైయస్సార్ కడప జిల్లా నందు 4 పరీక్ష కేంద్రాలు కలవని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయకపోతే

# మూడు పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం

**బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



**హైదరాబాద్** : మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయకపోతే మూడు పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. నిన్న మేడారంలో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై కనీసం చర్చించలేదని, బీసీ రిజర్వేషన్లపై చర్చించకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్వహించడం బీసీలను మరోసారి దగా చేయడ మేనని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా ఫైర్ అయ్యారు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు . ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఖరి మారకపోతే భవిష్యత్తులో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరిం చారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పై ఎందుకు చర్చించలేదు చట్టపరంగా ఇవ్వలేనప్పుడు పార్టీ పరంగానైనా ఇస్తామని ఎందుకు ప్రకటించడం లేదు మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెపుతాం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలని బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలు ఎందుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం లేదు గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఇక ఎన్నికలైనా నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్పష్టంగా హామీ ఇచ్చి ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయించడం అంటే బీసీలను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిందని ఆయన మండిపడ్డారు బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిన బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు, ఇందుకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని సమర్థించడం చాలా సిగ్గుచేటు అన్నారు అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు మద్దతిచ్చిన అఖిలపక్ష పార్టీలు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే ఏ రాజకీయ పార్టీ కూడా సడిచప్పుడు చేయకుండా మౌనం పాటిస్తున్నాయని, ఈ పార్టీలకు బీసీల పైన కపట ప్రేమ ఉందని మున్సిపల్ ఎన్నికల విషయంలో తేలిపోయింది అన్నారు మెస్సి ఆట కోసం హైదరాబాదుకు వచ్చిన రాహుల్ గాంధీ బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న హైదరాబాద్ కు వచ్చి ఎందుకు స్పందించడం లేదన్నారు బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు చేస్తుంటే రాహుల్ గాంధీ కళ్ళుమూసు కుంటున్నాడా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై బీసీలకు ద్రోహం తలపెడుతున్నాయని బీసీ రిజర్వేషన్లు తగ్గడానికి స్థానిక ఎన్నికలు జరగడానికి ఈ రెండు పార్టీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లే కారణమని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు చట్టపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇవ్వలేకపోతే బీసీ సమాజానికి క్షమాపణ చెప్పి పార్టీ గుర్తులతో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీపరంగా జనాభా దామాషా ప్రకారం 56% టికెట్లు ఇస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు,లేదంటే కాంగ్రెస్ ను బీసీలు ఇక జన్మలో నమ్మరని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇక ముగిసిన అధ్యయంగా మిగిలిపోతుందని ఆయన హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల 42 శాతం సాధించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని రెండు రోజుల్లోనే జేఏసీ సమావేశం నిర్వహించి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమం ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, అధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జేఏసీ కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్,బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, జజుల లింగం గౌడ్, బుదాని సదానందం, మాదేశి రాజేందర్, తారాకేశ్వరి, జిల్లెల నరసింహ, గూడూరు భాస్కర్, సంధ్యారాణి, సిద్ధాంతం శ్యామల, శైలజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విజయలక్ష్మి, రాజేశ్వరి,వెంకటేష్, శ్రీనివాసాచారి, గజ్జల సత్యం గౌడ్, జే. వెంకటయ్య,జే. వెంకటమ్మ, నర్సమ్మ, అంజమ్మ, బీవీ, అలవేల, తదితరులు

# కొత్తగూడెంలో పార్టీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం



బీఆర్ఎస్ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతుండడాన్ని ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ గద్దెల్ని కూల్చేయమంటూ రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి హింసను ప్రోత్సహిస్తున్నట్లుగా మాట్లాడడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో సోమ వారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయిల కార్డు (బాకీ కార్డ్)లు, పార్టీ మునిసిపల్ ఎన్నికల స్టిక్కర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల ఇంఛార్జి,ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ,ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నాయకులు నెరవేర్చడం లేదని ఎంపీ రవి చంద్ర నిశితంగా దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు 76,000 కోట్లు,ఆడబిడ్డలకు 62,500 కోట్లు,వృద్ధులు, దివ్యాంగులకు 50,000 కోట్ల చొప్పున బకాయి పడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.అదేవిధంగా కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీల పంపిణీ,పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం జాడే లేదన్నారు. కౌలురైతులు, ఆటో కార్మికులు, నిరుద్యోగ యువతకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పార్టీ ప్రచురించిన డోర్ స్టిక్కర్లు, బాకీ కార్డులను గడపగడపకు అంటించి,ప్రతి ఓటరుతో మమేకమై కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను వివరిద్దామన్నారు.ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 40% పైగా సర్పంచులను గెలిపించుకున్నామని,ఈ ఉత్సాహంతో మనమందరం ముందుకు సాగుదామని ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడొచ్చినా,ఆ తర్వాత జరిగినా,ఎప్పుడొచ్చినా కూడా మొత్తం 60 డివిజన్లలో బీఆర్ఎస్ విజయఢంకా మోగించడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని, గులాబీ కండువా కప్పుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆయన వివరించారు.పోటీ చేసేందుకు ఆసక్తి కనబర్చే వారంతా పార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,సర్వే వివరాల ఆధారంగా అభ్యర్థిత్వం ఖరారు చేయడం జరుగుతుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ప్రజలతో నిత్య సంబంధాలు కలిగిన,పలుకుపడి ఉన్న వారికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు నిర్ణయించిన నాయకులకు అభ్యర్థిత్వం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ లో గ్రూప్ రాజకీయాలకు తావులేదని,వనమా వెంకటేశ్వర రావు,రేగా కాంతారావు, రవిచంద్రలకు ఎలాంటి వ్యక్తిగత ఏజెండా లేదని,అందరూ కూడా పార్టీ అధినేత కేసీఆర్ గ్రూప్ వారేనని స్పష్టం చేశారు.పార్లమెంట్ సమావేశాలు కూడా మొదలవుతున్నందున ముఖ్యమైన సందర్భాల్లో ఒకటి రెండు సార్లు ఢిల్లీ వెళ్లి వస్తానని, 24 గంటలు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ మునిసిపాలిటీలో తిరిగి గులాబీ జెండా ఏగురవేసేందుకు మనమంతా కూడా మరింత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.పార్టీ నాయకులకు రవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వర రావులు స్టిక్కర్లు, బాకీ కార్డులు,ఓటర్ల జాబితాలు అందజేశారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ", "వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి",' 'జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలు మిన్నంటాయి.

# పాదయాత్ర ప్రారంభించిన బండ్ల గణేష్

**హైదరాబాద్** : నటుడు, ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మహా సంకల్పయాత్ర ప్రారంభమైంది. తొలుత వెంకటేశ్వర ఆల యంలో పూజలు నిర్వహించిన ఆయన షాద్ నగర్‌లో ఆయన నివాసం నుంచి తిరుపతి వరకూ పాదయాత్ర ప్రారంభిం చారు. ఆయన సన్నిహితులు, పలువురు సినీ ప్రముఖులు ఆయన వెంట నడిచారు. ఏపీ సీఎం చంద్రబాబుపై అభిమానంతో ఆయన ఈ పాదయాత్ర చేస్తున్నారు.ఏపీ సీఎం చంద్రబాబుపై అభిమానంతో బండ్ల గణేష్ ఈ సంకల్ప యాత్ర చేపట్టారు. స్కిల్ కేసులో అవినీతి జరిగిందనే ఆరోపణలతో వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఆ టైంలో బండ్ల గణేష్ తీవ్ర ఆవేదన చెందారు. పలు కార్యక్రమాల్లో చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఆయన ఎలాంటి మచ్చ లేకుండా తిరిగి వస్తే కాలినడకన శ్రీవారి సన్నిధికి వస్తానని మొక్కుకున్నారు. ఇప్పుడు అది నెరవేరడంతో మొక్కు చెల్లించుకుంటున్నారు. అంతకు ముందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు హీరో శివాజీ మాట్లాడారు.తాను చేపట్టే సంకల్పయాత్ర రాజకీయ యాత్ర కాదని... దేవుడి మొక్కు అని తెలిపారు బండ్ల గణేష్. 'భగవంతుడు నేను అనుకున్నది నెరవేర్చినందుకు ఆయన మొక్కు చెల్లించుకుంటున్నా.



చంద్రబాబుపై అభిమానంతో వెంకన్న కొండకు నడిచివెళు_న్నా. ఓ రోజు ఉదయాన్నే లేచి చూస్తే చంద్రబాబు అరెస్ట్ వార్త విని షాకయ్యా. రోజులు గడుస్తున్నా సార్ బయటకు రాలేదు. ఆయనకు పదవి రావాలనో లేదంటే అధికారంలోకి రావాలనో నేను ఆ వెంకటేశున్ని మొక్కుకోలేదు.ప్రాణాలతో ఆయన బయటకు వస్తే నా గడప నుంచీ నీ గడప వరకూ పాదయాత్రగా వచ్చి నీ మొక్కు చెల్లించుకుంటానని వెంకటేశుని ప్రార్థించా. ఆ ఏడుకొండల వాడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకు వచ్చారు. జూలు విడిచిన సింహంలా ఆయన బయటకు వచ్చారు. ఈ యాత్రకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదు. ప్రతీ అభిమాని అడుగు ఇది. కోట్లాది మంది తెలుగు ప్రజల అడుగు ఇది.' అని తెలిపారు.బండ్ల గణేష్ అంటే ఓ శక్తి అని సీనియర్ హీరో శివాజీ అన్నారు. 'బండ్ల గణేష్ అంటే ఓ బ్రాండ్. పరిశ్రమలో నాకు ఫస్ట్ సహాయం చేసింది గణేష్ అన్న. ఆయన ఇండస్ట్రీలో ఎంతోమందికి సహాయం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన అందరివాడు. ప్రజల మనిషి చంద్రబాబు బయటకు రావాలని కోరుకున్నారు. అది నెరవేరడంతో ఇచ్చిన మాట ప్రకారం షాద్ నగర్ నుంచి వెంకన్న సన్నిధి వరకూ పాదయాత్ర చేపట్టారు.' అని అన్నారు

# ఖాళీ కడుపుతో బొప్పాయి తింటున్నారా?



ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది, పేగులను శుభ్రపరుస్తుంది. బొప్పాయిలోని ఫైబర్ బరువును నియంత్రిస్తూ, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చు. ఉదయం మీ పేగులు సరిగ్గా శుభ్రం కాకపోతే, మీరు బొప్పాయిని క్రమం తప్పకుండా తినవచ్చు. ఇది పేగులలో పేరుకుపోయిన మురికిని శుభ్రపరుస్తుంది. తరచుగా జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఉదయం బొప్పాయి తినడం సహజ నివారణ. మీరు వేగంగా బరువు పెరుగుతున్నట్లయితే, ఈరోజు నుండి మీ ఆహారంలో బొప్పాయిని చేర్చుకోండి. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫైబర్ ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. జీవక్రియను కూడా పెంచుతుంది. విటమిన్ సి ఉండటం వల్ల బొప్పాయి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. బొప్పాయి చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ, బీటా కెరోటిన్ చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల చర్మం తేమను నిర్వహిస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. బొప్పాయితో చేసిన ఫేస్ ప్యాక్‌ను చర్మంపై అప్లై చేయడం వల్ల అనేక సమస్యలను నివారించవచ్చు. చర్మం మృదువుగా మారుతుంది. టానింగ్, ముడతలు తొలగిపోతాయి. ఇది జుట్టుకు పోషణను అందిస్తుంది. కాబట్టి ఇది జుట్టుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. బొప్పాయి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ప్రసిద్ధి చెందింది. ఇందులో పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అల్పాహారానికి ముందు ఖాళీ కడుపుతో ఒక గిన్నె తాజా బొప్పాయి తినడం అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని మీ దినచర్యలో చేర్చుకోవడం ద్వారా, మీరు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చు.

## రోజూ నిమ్మకాయ నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదేనా?



నిమ్మకాయ.. మన వంటింట్లో సులభంగా దొరికే అద్భుత ఔషధం. విటమిన్-సి, పొటాషియం, ఫ్లేవనాయిడ్లకు నిలయమైన నిమ్మరసాన్ని రోజూ తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అందరికీ తెలిసిందే. అయితే దీనిని ఎంతకాలం తాగాలి..? ఎప్పుడు తాగితే మంచిది..? ఆయుర్వేదం ఏం చెబుతోంది? జీర్ణక్రియకు - బరువు తగ్గడం: యలో ఉండే ఆమ్ల రసం వాత, కఫ దోషాలను తొలగిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. ఇది జీర్ణశక్తిని పెంచడమే కాకుండా శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది. ముఖ్యంగా ఊబకాయం తగ్గాలనుకునే వారు 15 నుండి 21 రోజుల పాటు నిరంతరం నిమ్మరసం తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడి మంచి ఫలితాలు కనిపిస్తాయి.నెల రోజులు తాగితే: సాధారణ ఆరోగ్య ప్రయోజనాల కోసం 20-30 రోజుల పాటు నిరంతరం నిమ్మరసం తీసుకోవచ్చు. అయితే ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. ఒక నెల పాటు వరుసగా నిమ్మరసం తాగిన తర్వాత, కనీసం ఒక వారం పాటు విరామం ఇవ్వడం మంచిది. ఇలా చేయడం వల్ల శరీరం సహజ సమతుల్యతను కాపాడుకుంటుంది. రోజూ ఎంత తాగాలి? ఎలా తాగాలి?: శాస్త్రీయ కోణంలో చూస్తే నిమ్మరసం చాలా ఆరోగ్యకరమైన డ్రింక్. కానీ దీనిని పరిమితంగా తీసుకోవడమే క్షేమకరం. రోజుకు ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయను పిండుకుని తాగడం ఉత్తమం. గోరువెచ్చని నీటిని తీసుకుని, అందులో నిమ్మరసం కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె కూడా కలుపుకోవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో లేదా భోజనానికి 30 నిమిషాల ముందు తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి. ప్రయోజనాలు అనేకం: ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరంలో నీటి లోపాన్ని నివారిస్తుంది.

## పచ్చి బఠానీలు.. పసుపు బఠానీలు ఏవి ఆరోగ్యానికి మంచివి?




పచ్చి, పసుపు బఠానీలను అనేక రకాల వంటకాలలో ఉపయోగిస్తారు. ఇప్పుడు, చాలా సార్లు ప్రజలకు ఏ బఠానీలు ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం కాదు. మీరు వాటిని కొనుగోలు చేస్తుంటే, మంచి నాణ్యమైన బఠానీలను మాత్రమే కొనుగోలు చేసి ఇంటికి తీసుకురండి.పచ్చి లేదా పసుపు బఠానీలు తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. అయితే, శీతాకాలంలోనే ఎక్కువగా పచ్చి బఠానీలను మార్కెట్లో అమ్ముతారు. ఆ తర్వాత, మీరు ఏడాది పొడవునా ఎండబెట్టిన బఠానీలను మాత్రమే తినవచ్చు. పచ్చి బఠానీలను ఎండబెట్టిన తర్వాత, వాటిని పసుపు బఠానీల పేరుతో మార్కెట్‌లో కూడా అమ్ముతారు. ఎండబెట్టిన తర్వాత, పచ్చి బఠానీలు పసుపు రంగులోకి మారుతాయి. కానీ, కొన్నిసార్లు ఎండిన పచ్చి బఠానీలు కూడా మార్కెట్లో లభిస్తాయి. ఇది వేరే రకమైన బఠానీలు. ఎండబెట్టిన తర్వాత కూడా ఈ బఠానీలు పచ్చగా ఉంటాయి. రెండు రకాల పోషక విలువలు కూడా దాదాపు ఒకే విధంగా ఉంటాయి. అయితే, రెండు బఠానీలను అనేక రకాల వంటకాలలో ఉపయోగిస్తారు. ఇప్పుడు, చాలా సార్లు ప్రజలకు ఏ బఠానీలు ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం కాదు. మీరు వాటిని కొనుగోలు చేస్తుంటే, మంచి నాణ్యమైన బఠానీలను మాత్రమే కొనుగోలు చేయాలి. వంట కోసం మీరు పచ్చి బఠానీలు లేదా పసుపు బఠానీలను ఉపయోగించవచ్చు. అయితే, వాటి రుచిలో స్వల్ప తేడా ఉంటుంది. పచ్చి బఠానీలు తక్కువ స్టార్చ్ కలిగి ఉంటాయి, పసుపు బఠానీల కంటే తియ్యగా ఉంటాయి. పసుపు బఠానీలు మట్టి, వగరు రుచిని కలిగి ఉంటాయి. అవి పచ్చి బఠానీల కంటే తేలికపాటివి, తక్కువ ఘాటుగా ఉంటాయి. మీ ఆహారంలో బలమైన బఠానీ రుచి ఉండకూడదనుకుంటే.. పసుపు బఠానీలు ఉత్తమం. రెండు రకాల ఎండిన బఠానీలు వండడానికి దాదాపు ఒకే సమయం పడుతుంది. ఆకుపచ్చ, పసుపు బఠానీలు రెండింటిలోనూ ప్రోటీన్, ఫైబర్, విటమిన్ బి, మెగ్నీషియం, ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. ఈ బఠానీలు కాల్షియం, జింక్, నియాసిన్, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం కోసం మీ రోజువారీ అవసరాలను తీర్చగలవు. బరువు తగ్గడానికి బఠానీలు ఒక అద్భుతమైన ఎంపిక. అవి జీర్ణక్రియకు సహాయపడతాయి. అవి ఆకలిని నియంత్రించడానికి, జీవక్రియను పెంచడానికి మంచివి. ఈ చిన్న బఠానీలు శక్తినిచ్చే పోషకాలను కలిగి ఉంటాయి. బఠానీలు వాపును తగ్గిస్తాయి, రక్తహీనతను నివారిస్తాయి, రక్తపోటును నియంత్రిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. బఠానీలు తినడం వల్ల ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడానికి సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పసుపు బఠానీలను ప్రోటీన్ పౌడర్‌లో ఉపయోగిస్తారు. రెండూ ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు, కానీ పసుపు బఠానీలు పచ్చి బఠానీల కంటే కొంచెం ఖరీదైనవి.

## బ్రోకలీ లేదా క్యాబేజీ బరువు తగ్గడానికి ఏది మంచిది?




ఈ మధ్యకాలంలో చాలా మంది వెయిట్ లాస్ అవ్వాలని, ఫిట్‌గా కనిపించాలని అనుకుంటున్నారు. ఇందుకోసం ప్రత్యేక డైట్స్ ఫాలో అవుతున్నారు. డైట్ చేసే సందర్భంలో ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. అలాంటప్పుడు బ్రోకలీ, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతాయి. వీటిలో మన శరీరానికి కావలసిన ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. చాలా మంది బ్రోకలీ అనే సరపేట్‌గా కూరగాయాల్లో ఒకటి అనుకుంటారు. కానీ బ్రోకలీ కూడా క్యాబేజీ కుటుంబానికి చెందిన ఆకుపచ్చ క్రూసిఫెరస్ కూరగాయ. జూఆం (యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్) డేటా ప్రకారం, 100 గ్రాముల బ్రోకలీలో సుమారు 34 కేలరీలు, సుమారు 89 గ్రాముల నీరు, 2.8 గ్రాముల ప్రోటీన్, చాలా తక్కువ కొవ్వు, 2.6 గ్రాముల ఫైబర్ మరియు 1.7 గ్రాముల సహజ చక్కెర ఉంటాయి. ఇంకా, బ్రోకలీ విటమిన్ సి, విటమిన్ కె ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తి పెంచడంతో పాటు ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటాయి. బ్రోకలీలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లూకోసినోలేట్స్, సల్ఫోరాఫేన్ వంటి నిర్దిష్ట సల్ఫర్ సమ్మేళనాలు కూడా ఉన్నాయి, ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బ్రోకలీలోని ఫైబర్, ముఖ్యంగా కరిగే ఫైబర్, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇంకా, ఫైబర్ కార్బోహైడ్రేట్‌లను నెమ్మదిగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర, ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది డయాబెటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్యాబేజీలో పోషకాలు : క్యాబేజీ బ్రాసికా కుటుంబానికి చెందినది, ఇందులో బ్రోకలీ, కాలీఫ్లవర్, కాలే వంటి కూరగాయలు ఉంటాయి. జూఆం డేటా ప్రకారం, 100 గ్రాముల క్యాబేజీలో దాదాపు 25 కేలరీలు, దాదాపు 92 గ్రాముల నీరు, 1.2 గ్రాముల ప్రోటీన్, చాలా తక్కువ కొవ్వు, 2.5 గ్రాముల ఫైబర్ , 3.2 గ్రాముల సహజ చక్కెర ఉంటాయి. క్యాబేజీ విటమిన్ సి, విటమిన్ కె లకు కూడా మంచి మూలం, ఇవి రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా భావిస్తారు. బ్రోకలీ లేదా క్యాబేజీలో ఏది మంచిది?: పోషకాల పరంగా చూసుకుంటే క్యాబేజీ కంటే బ్రోకలీని ఎక్కువ పోషకాలు ఉంటాయి. అంటే ఇందులో ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, వ్యాధి-రక్షణ సమ్మేళనాలు ఉంటాయి. క్యాబేజీలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ బ్రోకలి కన్నా తక్కువగా ఉంటాయి. అయితే దీన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం సులభం. బ్రోకలీ, క్యాబేజీ రెండూ ఆరోగ్యకరమైనవి. మీకు ఏది సరైనదనేది.. మీ అవసరాలు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. మీకు ఎక్కువ పోషకాలు కావాలంటే బ్రోకలీ మీకు మంచిది. అయితే, క్యాబేజీని రోజువారీ భోజనాలకు ఆరోగ్యకరమైన ఎంపికగా భావిస్తారు.

# బిజినెస్

## సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళుతున్న వెండి!



వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది.గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమనార్హం. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్ లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది.వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ.2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే? రూ.3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దఅష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

## భారత కంపెనీలకు పోటీతత్వమే కీలకం



అయిదు రోజుల పాటు దావోస్ జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాలకు భారత్ నుంచి వ్యాపార ప్రముఖులు హాజరు కానున్నారు. కంపెనీలకు ఖర్చు, స్థాయి, సామర్థ్యాల్లో పోటీతత్వాన్ని తీసుకురావడమే కీలకంగా మారిందని కన్సల్టెన్సీ సంస్థ బీసీజీ ఇండియా అధిపతి రాహుల్ జైన్ తెలిపారు. 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో భారత్‌కు సంబంధించి ఇది కీలకమైన చర్చనీయాంశం కానుంది. '2028 నాటికే ఈ మైలురాయిని చేరుకోవడానికి వృద్ధిని మరింత వేగవంతం చేయొచ్చా అనేది ముఖ్యమైన ప్రశ్న. ఇందుకోసం ప్రస్తుతం జీడీపీలో 15-17 శాతంగా ఉన్న తయారీ రంగాన్ని, 20% లేదా అంతకంటే ఎక్కువకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఈ లక్ష్యాన్ని సాధించడం ఎప్పుడూ అనే ప్రస్తావన ఉండదు' అని జైన్ పేర్కొన్నారు. శుద్ధ ఇంధనం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు వంటి వర్ధమాన రంగాల్లో పెట్టుబడులతో భారత్‌లో కొత్త వృద్ధి అవకాశాలు సృష్టించొచ్చని జైన్ వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్, వాహన విడిభాగాలు, పునరుత్పాదక ఇంధన, హార్డ్‌వేర్, డేటా కేంద్రాలు, సెమీకండక్టర్ వ్యవస్థలను విస్తరించడం ద్వారా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో భారత్ మరింత చొచ్చుకువెళ్లొచ్చని అంచనా వేశారు.

# 5 త్రైమాసికాల గరిష్ఠానికి సీఐఐ వ్యాపార విశ్వాస సూచీ

వరుసగా మూడో త్రైమాసికంలో (అక్టోబరు-డిసెంబరు)నూ సీఐఐ వ్యాపార విశ్వాస సూచీ (బీసీఐ) పెరిగిందని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలిపింది. గిరాకీ, లాభదాయకత, పెట్టుబడి పరిస్థితుల్లో ఉన్న ఆశావాదం కారణంగా బీసీఐ 66.5కు చేరిందని, ఇది 5 త్రైమాసికాల గరిష్ఠ స్థాయి అని పేర్కొంది. దేశీయంగా లభిస్తున్న గిరాకీ కీలకమైన చోదక శక్తిగా ఉందని.. మూడింట రెండొంతుల సంస్థలు 2025-26 జులై-సెప్టెంబరులో అధిక డిమాండ్‌ను నివేదించాయని సీఐఐ వెల్లడించింది. మూడో త్రైమాసికంలో మరింత వృద్ధి లభించిందని 72% సంస్థలు పేర్కొన్నాయి. జీఎస్‌టీ రేట్లు తగ్గించడం, పండగ వినియోగం పెరగడం.. గిరాకీ వృద్ధికి దోహదపడతాయని తెలిపింది. దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య, పెద్ద సంస్థలతో పాటు అన్ని పరిశ్రమల రంగాల అభిప్రాయాలను సేకరించి, ఈ అభిప్రాయానికి సీఐఐ వచ్చింది. తయారీ, సేవల్లో నిమగ్నమైన ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని 175 సంస్థల నిర్వాహకుల వద్ద 2025 డిసెంబరు తొలి - మూడో వారం మధ్య అభిప్రాయాలు సేకరించారు. కొత్త పెట్టుబడులు, కొత్త ఉద్యోగ నియామకాలపైనా ఆశావాదం బలంగా ఉన్నట్లు తేలింది. ప్రస్తుత త్రైమాసికంలో రెపోరేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరింత తగ్గిస్తుందని 69% సంస్థలు ఆశిస్తున్నాయి. దేశ వృద్ధిరేటును ఉపకరించేలా రాబోయే బడ్జెట్‌లో సంస్కరణల వేగం కొనసాగుతుందని సీఐఐ విశ్వాసం వ్యక్తం చేసింది. సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ కోతల వల్ల విక్రయాలకు ఊతం లభించింది. రాబోయే త్రైమాసికాల్లో తమ విక్రయాలు 5 - 20% పెరుగుతాయని 56.3% సంస్థలు ఆశాభావంతో ఉన్నాయి. సాహసోపేత సంస్కరణల చొరవతో, మన దేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా స్థిరపడిందని సర్వే తేల్చింది.

# టెక్ రంగంలో ఈ ఏడాది 1.25 లక్షల ఉద్యోగాలు



ఈ ఏడాది దేశీయ టెక్ రంగంలో భారీ నియామకాలు జరగనున్నాయి. 2026లో దాదాపు 1,25,000 కొత్త ఉద్యోగాలకు అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), డేటా, సైబర్ సెక్యూరిటీ ఉద్యోగాలను అత్యధిక గిరాకీ ఉంటుందని హెచ్‌ఆర్ సొల్యూషన్స్ సంస్థ అడెక్కొ ఇండియా నివేదిక తాజా ప్రకటనలో వెల్లడించింది. ఈ ఉద్యోగాలు ప్రయోగాత్మక దశ నుంచి ప్రధాన అవసరాల దశకు చేరాయని నివేదిక అభిప్రాయపడింది. ఫలితంగా ఈ ఉద్యోగాలకు గిరాకీ కూడా 51 శాతం పెరిగింది. దీనివల్ల ఈ ఏడాది ఉద్యోగాలు 12-15 శాతం పెరుగుతాయని అంచనా. దాదాపు 40 శాతం దిగ్గజ సంస్థలు ఇప్పటికే రోజువారీ పనిలో జనరేటివ్ ఏఐని ఉపయోగిస్తున్నాయి. 2023, 2024లలో నెమ్మదించిన తర్వాత 2025లో ఐటీ, ఐటీ సేవల రంగంలో నియామకాలు రికవరీ అవుతున్నాయని అడెక్కొ ఇండియా డైరెక్టర్ సంకేత్ చెంగప్ప అన్నారు. కంపెనీలు ఇప్పుడు మళ్ళీ నియామక ప్రక్రియను మొదలుపెట్టాయి. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా, ఆధునిక ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన నైపుణ్యాల కోసం ఉద్యోగులను తీసుకుంటున్నాయి. కొత్త గ్రాడ్యుయేట్ల నియామకం కూడా పెరిగింది. దీనర్థం ఐటీ రంగం నెమ్మదిగా కోలుకుంటోందని, 2026లో మరింత బలంగా పుంజుకోగలదని నివేదిక తెలిపింది. భారతీయ ఐటీ కంపెనీల్లో అగ్రశ్రేణి కంపెనీలు ఫ్రెషర్లు, స్కిల్స్ ఉన్న నిపుణులను తీసుకోవడం కొనసాగిస్తామని చెప్పాయి. ఇటీవల డిసెంబర్ త్రైమాసికంలో ఐటీ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ 5,043 మంది ఉద్యోగులను, విప్రో 6,529 మంది ఉద్యోగులను చేర్చుకుంది. కంపెనీలు ఉద్యోగులకు ఏఐ, భవిష్యత్తు సాంకేతికతలలో శిక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. 2,17,000 మంది ఉద్యోగులు ఇప్పుడు అధునాతన ఏఐ స్కిల్స్ కలిగి ఉన్నారని, ఇది గతేడాది కంటే మూడు రెట్లు ఎక్కువ అని టీసీఎస్ వెల్లడించింది. ఏఐ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తోందని, ఏఐపై ఎక్కువ దృష్టి పెట్టడానికి కంపెనీ తన జాబ్ స్ట్రక్చర్‌నే మారుస్తున్నట్టు పేర్కొంది.

# భారత్‌లో ఆడకుంటే వేటు తథ్యం..

## బంగ్లాదేశ్‌ను హెచ్చరించిన ఐసీసీ..!



పురుషుల టీ20 ప్రపంచకప్ షెడ్యూల్ మార్చాలని పట్టుపట్టిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. ఆ బోర్డు ప్రతిపాదించిన 'గ్రూప్ స్వాపింగ్‌కు' అంగీకరించమని క్రికెట్ ఐర్లాండ్ స్పష్టం చేయడమే ఆలస్యం.. భారత్‌లోనే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆదేశించింది. కాదు.. కుదరదు అని బెట్టు చేస్తే కొత్త జట్టుకు అవకాశమిస్తామని బంగ్లా బోర్డును ఐసీసీ హెచ్చరించింది. అంతేకాదు ఆడుతారా? టోర్నీ నుంచి తప్పించమంటారా? ఏదో ఒకటి తేల్చుకోవాలని అల్టిమేటం జారీ చేసింది. భద్రతా కారణాలరీత్యా భారత్‌లో ప్రపంచకప్ ఆడకుండా ఉండేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(దీజదీ) చేస్తున్న ప్రయత్నాలు అన్నీ బెడిసి కొడుతున్నాయి. ఒక్కొక్కటిగా బంగ్లా బోర్డుకు అన్ని దారులు మూసుకుపోతున్నాయి. గ్రూప్ స్వాపింగ్ చేయాలని ఐసీసీకి విన్నవించుకున్నా నిరాశే ఎదురైంది. ఎందుకంటే.. తమను గ్రూప్ బీలోకి మార్చాలని అభ్యర్థించిన బంగ్లాదేశ్ ఆశలపై క్రికెట్ ఐర్లాండ్ (జతీఱఎనెవ్ ×తీవశ్రీఖఅఏ) నీళ్లు చల్లింది. ఎట్టిపరిస్థితుల్లోనూ గ్రూప్ మారబోమని, శ్రీలంకలోనే తాము ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడుతామని ఆదివారం ఐర్లాండ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో బంగ్లా బోర్డుకు మరో అవకాశమిచ్చింది ఐసీసీ. భారత్‌లోనే ప్రపంచకప్ ఆడాలని బంగ్లాకు స్పష్టం చేసింది. అందుకు అంగీకరించకుంటే.. ఏకంగా టోర్నీ నుంచే తప్పిస్తామని ఆ దేశ బోర్డును ఐసీసీ హెచ్చరించింది. మంకుపట్టు వదిలేసి ప్రపంచకప్ మ్యాచ్‌లు భారత్‌లో ఆడుతారా? టోర్నీ నుంచి తొలగించమంటారా? ఏదో ఒకటి తేల్చుకోండి. జనవరి 21 వరకూ మీ నిర్ణయాన్ని తెలియజేయాలని బంగ్లా బోర్డుకు స్పష్టం చేసింది ఐసీసీ. దాంతో.. మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న బీసీబీ సభ్యులు 'అయ్యో.. ఇలా జరిగిందేంటీ?' అని తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ ఐసీసీ హెచ్చరికను బంగ్లాబోర్డు బేఖాతరు చేస్తే.. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం దక్కనుందని సమాచారం.

### నచ్చజెప్పాలని చూసినా..

క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. శనివారం ఐసీసీ ప్రతినిధులు ఢాకాలో బంగ్లాదేశ్ బోర్డు సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్‌లో ఆడకూడదనే నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని ఐసీసీ బృందం నచ్చజెప్పాలని చూసింది. కానీ, బంగ్లా బోర్డు మెంబర్స్ మాత్రం అందుకు అంగీకరించలేదు. శ్రీలంకలో ఆడేందుకు వీలు కల్పించేలా తమ జట్టును గ్రూప్ సీ నుంచి గ్రూప్ బీలోకి మార్చాలని ఐసీసీ సభ్యులను వారు కోరారు. పొట్టి ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకారం ప్రస్తుతం గ్రూప్ 'సీ'లో ఉన్న బంగ్లాదేశ్ లీగ్ దశలో మూడు మ్యాచ్‌లు కోల్‌కతాలో ఆడాల్సి ఉంది. నాలుగో మ్యాచ్ ముంబైలో ఉంది. ఇక గ్రూప్ 'బీ'లోని ఐర్లాండ్ కొలంబోలో గ్రూప్ దశ మ్యాచ్‌లు ఆడనుంది.

## భారత జెర్సీలో మళ్లీ రో-కోలు కనిపించేది ఎప్పుడంటే?



టీమిండియా స్టార్ జోడీ విరాట్ కోహ్లి-రోహిత్ శర్మల ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ముగియడంతో రో-కో ద్వయం దాదాపు 6 నెలల పాటు భారత జెర్సీలో కన్పించరు. మళ్లీ వచ్చే ఏడాది జూలైలో ఇంగ్లండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో వీరిద్దరూ భారత్ తరపున ఆడనున్నారు. అంతకంటే మందు జూన్‌లో అఫ్గానిస్తాన్ జట్టు మూడు వన్డేల సిరీస్ కోసం భారత పర్యటనకు రావాల్సి ఉంది. కానీ ఈ ద్వైపాక్షిక సిరీస్ ఇంకా అధికారికంగా ఖరారు కాలేదు. ఒకవేళ అఫ్గానిస్తాన్‌తో భారత్ ఆడితే విరాట్-రోహిత్ కూడా బరిలోకి దిగనున్నారు. లేదంటే ఆ తర్వాత నెలలో ఇంగ్లండ్‌పై కచ్చితంగా ఆడనున్నారు. కాగా ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్, కోహ్లిలు.. ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. ఇప్పుడు న్యూజిలాండ్‌తో వన్డేల తర్వాత టీమిండియా టీ20 సిరీస్‌లు ఎక్కువగా ఆడనుంది. వీరిద్దరూ టీ20లకు వీడ్కోలు పలకడంతో వన్డే సిరీస్ షెడ్యూల్ వరకు అభిమానులు అగాల్సిందే. అయితే ఈ సీనియర్ ప్లేయర్లు ఐపీఎల్‌లో మాత్రం తమ తమ జట్లు తరపున సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆఖరిలో మాత్రం విరాట్, రోహిత్ వరుస అంతర్జాతీయ సిరీస్‌లలో బీజీబీజీగా గడపనున్నారు. ఇంగ్లండ్‌తో వన్డేలు ముగిసిన తర్వాత సెప్టెంబర్‌లో భారత్ వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో ఆతిథ్య విండీస్‌తో మెన్ ఇన్ బ్లూ 3 వన్డేలు ఆడనుంది. అనంతరం అక్టోబర్-నవంబర్ నెలల్లో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది.

# స్పోర్ట్స్

## ఐపీఎల్‌ను కాపీ కొడుతూ..

## తొలిసారి ఆటగాళ్ల వేలానికి శ్రీకారం..!




టీ20 క్రికెట్‌లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ పలు దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఫ్రాంచైజీ క్రికెట్‌కు ఆదరణ పెరగడంతో అందరూ ఐపీఎల్ తరహాలోనే వేలాన్ని నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (ఖూూ) కూడా మన ఐపీఎల్‌నే కాపీ కొడుతోంది. ఇన్నాళ్లుగా అనుసరిస్తున్న లాటరీ (డ్రాఫ్ట్) విధానానికి స్వస్తి పలికి.. వేలం ప్రక్రియకు నాంది పలుకనుంది. వచ్చే సీజన్ నుంచే యాక్షన్ ద్వారా ఆటగాళ్లను కొనే పద్ధతిని పీసీబీ అనుసరించనుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోని ఫ్రాంచైజీలు ఇప్పటివరకూ ఆటగాళ్లను లాటరీ విధానం(డ్రాఫ్ట్)లో తీసుకునేవి. 2016లో లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పద్ధతిని పాటిస్తున్నాయి. ఇకపై వేలం ద్వారా క్రికెటర్లను కొనబోతున్నాయి.వచ్చే పదకొండో సీజన్ నుంచి పీఎస్ఎల్ సరికొత్తగా ఉండనుందని సోమవారం పీఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సల్మాన్ నసీర్ వెల్లడించాడు. 'పీఎస్ఎల్‌లో భారీ మార్పు రాబోతోంది. ఇన్నాళ్లు లాటరీ ద్వారా ఆటగాళ్లను తీసుకునేవాళ్లం. ఇకపై వేలం విధానాన్ని అనుసరించబోతున్నాం. ఫలితంగా పారదర్శకతతో పాటు పోటీతత్వం కూడా పెరుగుతుంది' అని సల్మాన్ నసీర్ తెలిపాడు. అంతేకాదు 1.3 మిలియన్ యూఎస్ డాలర్లుగా ఉన్న ఫ్రాంచైజీల పర్స్‌ను 1.6 మిలియన్ యూఎస్ డాలర్లకు పెంచుతున్నామని ఆయన వెల్లడించాడు.

### నలుగురికి ఛాన్స్..

ఐపీఎల్ తరహాలో వేలం ద్వారా ఆటగాళ్లను కొనే ప్రక్రియకు పచ్చజెండా ఊపిన నిర్వాహకులు.. ఎంతమందిని అట్టిపెట్టుకోవాలనే విషయంపైనా కసరత్తు చేశారు. ప్రతి ఫ్రాంచైజీ గరిష్టంగా నలుగురిని రీటైన్ చేసుకునేందుకు అనుమతించారు. ఇంతకుముందు ఎనిమిది మందిని అట్టిపెట్టుకునే వీలుండేది. అంతేకాదు.. మెంటర్, బ్రాండ్ అంబాసిడర్, రైట్ టు మ్యాచ్ నిబంధనలను కూడా రద్దు చేసింది. మార్చి 26వ తేదీ నుంచి పీఎస్ఎల్ పదకొండో సీజన్ షురూ కానుంది. ఆలోపే వేలం ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం ఈ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ క్యాలండర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్ జట్లు పాల్గొంటున్నాయి.



# శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి టీం నుంచి మరో క్రేజీ న్యూస్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ ప్రాజెక్ట్ నారీ నారీ నడుమ మురారి సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. పండుగ మొదలయింది అంటూ మేకర్స్ మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. అద్భుతమైన ఓపెనింగ్ వీక్ తర్వాత ప్రేక్షకులను వస్తున్న డిమాండ్ నేపథ్యంలో మరిన్ని థియేటర్లతో మీ ముందుకు వస్తోంది అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఇంకేంటి మరి సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన ఈ చిత్రంపై మీరూ ఓ లుక్కేయండి. ఈ సంక్రాంతికి అసలైన పండుగ ఆఫర్.. ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. అదనపు ఛార్జీలు ఏం లేవు.. అంటూ శర్వానంద్ టీం ప్రమోషనల్ స్ట్రాటజీ పర్‌ఫెక్ట్‌గా వర్కవుట్ అయినట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఆటోడ్రైవరైన కమెడియన్ సత్య ఓ మహిళను ఆస్పత్రికి తీసుకొచ్చిజాగ్రత్త దింపేసి వెళ్లే క్రమంలో.. ఆ మహిళ డబ్బులు తీసుకో బాబు అని అంటే.. అయ్యో వద్దమ్మా గర్బిణీ స్త్రీల దగ్గర డబ్బులు తీసుకోనమ్మా సత్య అంటాడు. నేను ప్రెగ్నెంట్ కాదు అని ఆ మహిళ అనే ఫన్నీ సన్నివేశంతో షురూ అయింది ట్రైలర్. ఆ తర్వాత బీటెక్ చదివి ఆర్కిటెక్ట్‌గా పనిచేసే క్రమంలో శర్వానంద్‌కు సంయుక్తా మీనన్, సాక్షి వైద్య కలుస్తారు. ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడనే నేపథ్యంలో ఎంటర్‌టైనింగ్‌గా సాగే ఈ సినిమాను మూవీ లవర్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మూవీకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించిన ఈ ప్రాజెక్ట్‌ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కించారు.



# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న మెగాస్టార్ సినిమా..

## తొలి వారం రూ.292 కోట్ల వసూళ్లతో సంచలనం

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' (మీ+) బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్లైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, నయనతార కథానాయికగా తనదైన ఆకర్షణతో కీలక పాత్ర పోషించింది. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున రావడంతో పాటు, అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే అంశాలు సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌ను సమతూకంగా మేళవించిన విధానం సినిమాకు ప్లస్ అయింది. సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా, వాణిజ్యపరంగా నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు కొనసాగుతుండటంతో, మేకర్స్ ఇంకా బలమైన ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో సినిమా మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న ఈ ప్రభంజనం, ఈ ఏడాది టాలీవుడ్‌కు గోల్డెన్ స్టార్ట్‌గా మారిందని చెప్పొచ్చు.

# రికార్డు స్థాయిలో థియేటర్ విడుదలకు 'త్రిముఖ' రెడీ

ఈనెల 30వ తేదీన థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తెలుగు సినిమా 'త్రిముఖ'. ఇది ఇప్పుడు విడుదలకు ముందే తెలుగు చిత్ర పరిశ్రమలో ఓ మైలురాయిని నమోదు చేయబోతోంది. ఈ చిత్రాన్ని కొత్త హీరోతో తీశారు. అయినా సరే అత్యధికంగా 500 థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మంచి బజ్ సొంతం చేసుకున్న 'త్రిముఖ'... ప్రేక్షకుల అంచనాలను మించేలా బాక్సాఫీస్ వద్ద ప్రభావవంతమైన విజయాన్ని నమోదు చేస్తూ.. ఒక కొత్త హీరోకు ఘనమైన ఆరంభాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. ఇందులో సన్నీ లియోన్, అషూ రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషించారు.






# పూజాని ఇబ్బంది పెట్టిన పాన్ ఇండియా హీరో ఎవరు?

హీరోయిన్ పూజా హెగ్డేకి అవకాశాలు దాదాపు తగ్గిపోయాయి. ఈమె నటించిన 'జన నాయగణ్' లెక్క ప్రకారం ఈ పాటికే సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ సెన్సార్ సమస్యల వల్ల అది ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి. ఇలాంటి టైంలో పూజా హెగ్డే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిపోయింది. దానికి కారణం ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు. పాన్ ఇండియా హీరో తనతో అసభ్యంగా ప్రవర్తిస్తే, అతడిని లాగిపెట్టి కొట్టానని చెప్పంది. ఇంతకీ ఏంటి విషయం? తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన పూజా హెగ్డే.. ఓ స్టార్ హీరోతో తనకెదురైన ఓ చేదు అనుభవాన్ని బయటపెట్టింది. 'నా కెరీర్ మొదట్లో ఓ భారీ పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ వచ్చింది. చాలా సంతోషంగా అనిపించింది. కానీ షూటింగ్ టైంలో ఓ రోజు.. ఆ హీరో, అనుమతి లేకుండా నా క్యారవాన్‌లోకి వచ్చేశాడు. అసభ్యంగానూ ప్రవర్తించాడు. చాలా ఇబ్బందిగా అనిపించింది. ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో ఆ హీరోని లాగిపెట్టి కొట్టాను. వెంటనే సదరు హీరో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తర్వాత ఆ హీరోతో నటించడానికి నేను ఇష్టపడలేదు. దీంతో నా సీన్స్ అన్నీ డూపుని పెట్టి తీశారు' అని పూజ చెప్పుకొచ్చింది. మరి పూజా హెగ్డేని ఇబ్బంది పెట్టిన ఆ పాన్ ఇండియా హీరో ఎవరా అనేది ఇక్కడ క్వశ్చన్ మార్క్. కెరీర్ ప్రారంభంలో అంటే హృతిక్ రోషన్ 'మొహంజదారో'లో ఈమె నటించింది. దక్షిణాదిలోనూ ఈ మూవీ రిలీజైంది. నాలుగేళ్ల క్రితం ప్రభాస్ 'రాధేశ్యామ్'లో నటించింది. పూజా చేసిన పాన్ ఇండియా మూవీస్ అంటే ఇవే. మరి వీరిద్దరిలో ఎవరైనా పూజతో అసభ్యంగా ప్రవర్తించారా? లేదంటే ఈమె ఏమైనా కట్టుకథ చెబుతోందా అనేది ఇక్కడ అర్థం కావట్లేదు. ఇకపోతే పూజా చేతిలో ప్రస్తుతం కాంచన 4, దుల్కర్ సల్మాన్ తెలుగు సినిమా, ఓ హిందీ మూవీ ఉన్నాయి.



# టీవీ ప్రీమియర్‌కు సిద్ధమైన బ్లాక్‌బస్టర్ 'మిరాయ్'డ ఈ నెలలోనే స్టార్ మా లో సందడి

యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన భారీ విజువల్ ఫాంటసీ యాక్షన్ మూవీ 'మిరాయ్' విడుదలైనప్పటి నుంచి సంచలన విజయాన్ని నమోదు చేసింది. థియేటర్లలో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించి, తేజ సజ్జా కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలిచింది. థియేట్రికల్ రన్ తర్వాత ఓటీటీలో కూడా మంచి రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు టెలివిజన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తాజాగా 'మిరాయ్' టెలివిజన్ ప్రీమియర్ డేట్ ఫిక్స్ కావడంతో ఈ సినిమా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ చిత్రం జనవరి 25, 2026న సాయంత్రం 5:30 గంటలకు స్టార్ మా ఛానెల్‌లో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది. ఇప్పటివరకు థియేటర్, ఓటీటీలో మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, బుల్లితెరపై ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ సినిమా, కథనం నుంచి టెక్నికల్ విలువల వరకు అన్ని విభాగాల్లోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సూపర్ యోధుడి పాత్రలో తేజ సజ్జా పర్ఫార్మెన్స్, అతడి బాడీ లాంగ్వేజ్, యాక్షన్ సీక్వెన్సులు సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. అంతేకాదు, భారీ విజువల్ గ్రాండియర్, వీఎఫ్ఎక్స్ పనితనం కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఈ చిత్రంలో మంచు మనోజ్ కీలక పాత్రలో నటించి విలన్‌గా సాలిడ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఆయన పాత్రకు థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. హీరోయిన్‌గా రితికా నాయక్ నటన ఆకట్టుకోగా, కథకు తగిన భావోద్వేగాలను అందించింది. సంగీత దర్శకుడు గౌర హరి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.మొత్తంగా చూస్తే, భారీ యాక్షన్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో రూపొందిన 'మిరాయ్' ఇప్పుడు బుల్లితెరపై మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్ మిస్ అయిన వారు, అలాగే కుటుంబంతో కలిసి మళ్లీ చూడాలనుకునే ప్రేక్షకులకు ఇది మంచి అవకాశం అనే చెప్పాలి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,